ప్రైవేటు పాఠశాలలను కళాశాలలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం 2


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


యదేచ్ఛగా విద్యను వ్యాపారంగా మారుస్తున్న విద్యాసంస్థలు.. 2

సూర్యాపేట | సోమవారం | 17-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 113 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# 500 కోట్లకు పైగా భూ కుంభకోణం

- కాస్తులో ఉన్నా రికార్డుల్లో పేర్లు తారుమారు
- కీసరలో 2006 నుంచి దళితుల పోరాటం
- తాజాగా సొంత సర్కారుపైనే వీహెచ్ ఆరోపణలు
- హాట్ టాపిక్‌గా కాంగ్రెస్ సీనియర్ నేత వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్16( నిజం చెపుతాం న్యూస్ )

కాస్తులో ఉండగానే రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లు తారుమారయ్యాయని, 94 ఎకరాల భూమిని రాగి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ఫోర్జరీ సంతకాలతో రికార్డుల్లో నమోదు చేసుకొని దాదాపు రూ.500 కోట్లకు పైగా భూ కుంభకోణానికి పాల్పడ్డారని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసరలోని బాధిత దళితులు ఆరోపిస్తున్నారు.

మేడ్చల్, జూన్ 16(నమస్తే తెలంగాణ): కాస్తులో ఉండగానే రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లు తారుమారయ్యాయని, 94 ఎకరాల భూమిని రాగి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ఫోర్జరీ సంతకాలతో రికార్డుల్లో నమోదు చేసుకొని దాదాపు రూ.500 కోట్లకు పైగా భూ కుంభకోణానికి పాల్పడ్డారని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసరలోని బాధిత దళితులు ఆరోపిస్తున్నారు. 2004 నుంచి రికార్డుల్లో ఉన్న తమ పేర్లు మారిపోవడంతో 2006 నుంచి భూమి కోసం పోరాడుతున్నా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ వి.హన్మంతరావు మాట్లాడుతూ 'దళితుల భూమి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయడం లేదు' అని బహిరంగంగా ఆరోపించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. కీసరలో 1981లో కౌలులో ఉన్న సర్వే నంబర్లు 179, 213, 174, 175, 176, 173లో 94.02 ఎకరాలను అప్పటి పట్టాదారైన రాగి కృష్ణారెడ్డి



10 మంది దళితులు పుంద్రు సాయన్న, కుంతల బాలయ్య, కుంతల పోచయ్య, నర్సయ్య, పుంద్రు నర్సయ్య, సాయన్న, మెరుగు సాయన్న, కుంతల బాలయ్య, తుడుం పోచయ్య, తుడుం ఆగయ్యకు 38-ఈ కింద ఇచ్చాడు. హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో కీసరలో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ క్రమంలో జీవో నం.1717 ద్వారా పుంద్రు నర్సయ్య, మెరుగు సాయన్న, శీలం సాయన్న, తుడుం ఆగయ్య, కుంతల బాలయ్యకు చెందిన భూమిని కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు ఫోర్జరీ సంతకాలతో 2004లో తమ పేరిట నమోదు చేసుకున్నారని, ఆ భూమిని ఇతరులకు విక్రయించి భూ కుంభకోణానికి పాల్పడ్డారని కౌలు రైతుల కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఆ భూముల్లో హెచ్‌ఎండీఏ అనుమతుల మేరకు ఇండ్ల నిర్మాణాలు (విల్లా ప్రాజెక్ట్) కొనసాగుతున్నాయి.

### వీహెచ్ మాటలు చర్చనీయాంశం

కీసరలో దళితల భూమి విషయం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి వచ్చినా స్పందించడం లేదని, భూమి వారసులైన 120 మంది దళితులకు న్యాయం జరగక రోడ్డుపై పడ్డారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హన్మంతరావు తాజాగా సొంత ప్రభుత్వంపైనే ఆరోపణలు చేశారు. 'ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇదేనా? దళితులకు పది రోజుల్లో న్యాయం జరగకుంటే ఆమరణ దీక్షకు దీగుతా' అని ఆయన చెప్పిన మాటలు మేడ్చల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. కాగా ఈ భూముల లే అవుట్‌కు 2010లోనే అనుమతులు వచ్చినట్టు అధికారులు స్పష్టం చేస్తున్నారు. లే అవుట్ అనుమతులు ఉన్నందునే ఇంటి నిర్మాణాలు కొనసాగుతున్నట్టు పేర్కొంటున్నారు. ప్రస్తుతానికి ఈ భూమిపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదని చెబుతున్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్16 (( నిజం చెపుతాం న్యూస్ )



త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్తల అచంచలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని సీఎం అభిప్రాయపడ్డారు.

## జూలై 1 నుంచి కొత్త క్రిమినల్ చట్టాలు

న్యూఢిల్లీ: జూన్16 ( నిజం చెపుతాం న్యూస్



భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య.. పేర్లతో తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయని కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ తాజాగా ప్రకటించారు. ' కొత్త చట్టాలు దేశ ంలోని క్రిమినల్ న్యాయ వ్యవస్థకు అత్యంత కీలకం. నేర స్వభావాన్ని బట్టి సాధారణ నేరాల్లో పోలీస్ కస్టడీ 15 రోజుల నుంచి 90 రోజులకు పెరిగింది. అలాగే భారతీయ న్యాయ సంహితలో కొత్తగా 20 నేరాల్ని చేర్చాం' అని తెలిపారు.

## ఎత్తైన రైలు వంతెనపై ట్రయల్ రన్

న్యూఢిల్లీ, జూన్ 16( నిజం చెపుతాం న్యూస్ ) జమ్ము-కశ్మీర్‌కు కొత్త అందాలు తెచ్చిపెట్టే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన చీనాబ్ రైల్వే వంతెన రాకపోకలకు సిద్ధమైంది. ఈ వంతెన నిర్మాణం పూర్తి కావడంతో దీనిపై ఆదివారం ఒక రైలు ఇంజన్‌ను నడిపి తొలి ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ వీడియోను రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు. కశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించేందుకు ఇప్పటికే ఉధంపూర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టును చేపట్టారు. అందులో భాగంగానే నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తున చీనాబ్ నదిపై 1,315 మీదర్ల పొడవైన వంతెనను నిర్మించారు. చైనాలోని బెయిపాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షబాయ్ బ్రిడ్జి రికార్డును ఇది అధిగమించింది.



## ప్రశాంతంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష

హైదరాబాద్,జూన్16 ( నిజం చెపుతాం న్యూస్ )

హైదరాబాద్ జిల్లాలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మెహిదీపట్నం సంతోష్‌నగర్ కాలనీలోని సెయింట్ ఆన్స్ మహిళా పీజీ కళాశాలలో ఆదివారం జరిగిన పరీక్షా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పరీక్ష కోసం చేసిన ఏర్పాట్లను, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం, కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, పరీక్ష పారదర్శకంగా జరిగేందుకు సీసీ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 11.30 వరకు జరిగిన పేపర్-1 పరీక్షకు 25,875 మంది హాజరు కాగా, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 గంటల వరకు జరిగిన పేపర్-2 పరీక్షకు 25,661 మంది హాజరయ్యారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 19,492 మంది గైర్హాజరయ్యారని, కేవలం 56-57 శాతం మంది అభ్యర్థులు మాత్రమే పరీక్ష రాశారని తెలిపారు. జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు



లేకుండా యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా మాసబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాన్ని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన పర్యవేక్షించారు.

## మూడు నిమిషాల్లో దోచేశారు

**సినిమాల్లో చూపించే దోపిడీలకు ఏమాత్రం తీసిపోని విధంగా అమెరికాలోని కాలిఫోర్నియాలో ఓ భారతీయ నగల దుకాణంలో దోపిడీ జరిగింది. దుండగులు కేవలం 3 నిమిషాల్లో దుకాణాన్ని దోచేశారు. ఈ నెల 12న అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది.**

హైదరాబాద్,జూన్16 (( నిజం చెపుతాం న్యూస్ )

సినిమాల్లో చూపించే దోపిడీలకు ఏమాత్రం తీసిపోని విధంగా అమెరికాలోని కాలిఫోర్నియాలో ఓ భారతీయ నగల దుకాణంలో దోపిడీ జరిగింది. దుండగులు కేవలం 3 నిమిషాల్లో దుకాణాన్ని దోచేశారు. ఈ నెల 12న అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. పుణె కేంద్రంగా ఉన్న బాధిత పీఎన్ జ్యువెల్లర్స్ తన వెబ్‌సైట్‌లో పేర్కొన్న కథనం ప్రకారం.. సుమారు 20 మంది ముసుగు దొంగలు ఈ దోపిడీకి పాల్పడ్డారు. షాపునకు కాపలాగా ఉన్న ఒక్క గార్డును భయపెట్టి, అద్దాల ద్వారం పగులకొట్టి వారు షాపులోకి ప్రవేశించారు. వెంటనే షోరూం అంతా వ్యాపించి డెస్కుల అద్దాలను సుత్తులతో పగులగొట్టి అందినకాడికి నగలను సంచుల్లో గబగబా వేసుకొని పరారయ్యారు. వారికి ఆ ప్రాంతం గురించి బాగా తెలిసినట్టు అనిపిస్తున్నదని స్థానిక మీడియా పేర్కొంది. అయిదుగురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## టీమిండియా హెడ్ కోచ్‌గా గంభీర్ ఫిక్స్..

హైదరాబాద్,జూన్16 ( నిజం చెపుతాం న్యూస్ )



భారత జట్టు పురుషుల జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఎంపిక దాదాపు ఖాయమైనట్లు తెస్తోంది. దీనిపై ఈ నెల ఆఖరులోగా బీసీసీఐ అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుత కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌తో ముగియనుంది. అయితే జూలై 1 నుంచి టీమిండియా కొత్త కోచ్ బాధ్యతలను గంభీర్ స్వీకరించే చాన్స్ ఉంది.ఈ పదవి కోసం రికీ పాంటింగ్, స్టీవెన్ ఫ్లెమింగ్, జయవర్ధనే, జస్టిన్ లాంగర్ వంటి దిగ్గజాలు పోటీపడినా.. బీసీసీఐ మాత్రం గంభీర్‌వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. టీ20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత టీమిండియా జింబాబ్వే, శ్రీలంక పర్యటనలకు వెళ్లనుంది. జులై 6 నుంచి 14 వరకు జరిగే జంబాబ్వే పర్యటనలో భారత్ 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. ఇక గంభీర్ కొత్త కోచ్‌గా బాధ్యతలు చేపడితే జింబాబ్వే సిరీస్‌తో అతడి విధులు మొదలవుతాయి.

## తెలంగాణలో ఐదురోజులు వానలు..

### ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

హైదరాబాద్,జూన్16 ( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. అలాగే, ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ నెల 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించింది.



## శుభకార్యం జరగాల్సిన ఇంట్లో విషాదం

- శుభకార్యం జరగాల్సిన ఇంట్లో విషాదం
- ఉరేసుకొని ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆత్మహత్య
- భర్త వేధింపులే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ

హైదరాబాద్,జూన్16 (( నిజం చెపుతాం న్యూస్ )

రెండు రోజుల్లో కూతురి 'సారీ ఫంక్షన్'ను తనకున్న స్థోమతకు తగ్గట్లు చేద్దామని అనుకున్నది ఆ తల్లి. తెలిసిన వారి దగ్గరి నుంచి రూ.80వేలు అప్పు తెచ్చింది. బంధువులు, తోటి ఉపాధ్యాయులకు, స్నేహితులను ఆహ్వానించింది. ఇంతలోనే ఆ తల్లి ఆత్మహత్య చేసుకోవడంతో ఆ ఇంట్లో విషాదం నెలకొన్నది. రెండు రోజుల్లో కూతురి 'సారీ ఫంక్షన్'ను తనకున్న స్థోమతకు తగ్గట్లు చేద్దామని అనుకున్నది ఆ తల్లి. తెలిసిన వారి దగ్గరి నుంచి రూ.80వేలు అప్పు తెచ్చింది. బంధువులు, తోటి ఉపాధ్యాయులకు, స్నేహితులను ఆహ్వానించింది. ఇంతలోనే ఆ తల్లి ఆత్మహత్య చేసుకోవడంతో ఆ ఇంట్లో విషాదం నెలకొన్నది.

# ప్రైవేటు పాఠశాలలను కళాశాలలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

**ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 16(నిజం చెపుతాం)

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మందుల రవి ఆదివారం మీడియాతో సమావేశంలో మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ప్రైవేటు పాఠశాలలను కళాశాలలను ప్రోత్సహిస్తున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందుల రవి అన్నారు. ప్రతి పేదవారికి నిరుపేద వారికి సామాన్యులకు మధ్యతరగతుల వారికి అందుబాటులో ఉండాల్సిన విద్య కేవలం సంపన్నులకు,ధనవంతులకు ఆగర్భ శ్రీమంతులకు మాత్రమే చెరువులో ఉన్నది అని ఆయన అన్నారు. నేడు ఎంతో మంది పేద వారికి విద్య అందని ద్రాక్షగా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ప్రైవేటు పాఠశాల కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాల పేరుతో దోచుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళన చెందుతున్నారని జిల్లా సంబంధించిన విద్యాధికారులు ప్రైవేటు పాఠశాలలపై కళాశాలపై కోరడా జరిపించి అక్రమాలకు పట్టుబడుతున్న కళాశాల, పాఠశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్సులను క్యాన్సల్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చంద్రబాబు నాయుడు,మోడీ మరియు నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంతటి వారిగా అయ్యామని చెప్పడం జరిగింది. మరి అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలను అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రైవేట్ పాఠశాలలను పూర్తిగా రద్దు చేసి ప్రభుత్వం పాఠశాలలో మెరుగైనటువంటి విద్యను అందించడమే కాకుండా కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా విద్యలో ఉండే మార్పులను చూసేటందుకు కేరళ రాష్ట్రాన్ని క్యూబా దేశాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వానికి తెలిపారు.

# 21వ తేదీన అమరజీవి వేముల మహేందర్ గారి 3వ వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా సదస్సును జయప్రదం చేయండి

**కొండమడుగు నర్సింహ పిలుపు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 16(నిజం చెపుతాం)

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ గారి 3వ వర్ధంతి సందర్భంగా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల21తేదీన సుందరయ్య భవన్, భువనగిరిలో ఉదయం 11 గంటలకు" వ్యవసాయ కార్మికులు – కనీస వేతనాల చట్టం అమలు" అనే అంశంపై నిర్వహిస్తున్న జిల్లా సదస్సులో వ్యవసాయ కూలీలు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన భువనగిరిలో జరుగగా ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ కామ్రేడ్ వేముల మహేందర్ చిన్ననాటి నుండే ఎర్రజెండ చేతబట్టి అనేక కూలీ, భూమి పోరాటాలకు నాయకత్వం వహించి కూలీల,పేదల పక్షాన జీవితాంతం పనిచేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్న నేటికీ వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలు కావడం లేదని చాలీచాలని కూలితో కుటుంబాల పోషణకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కామ్రేడ్ మహేందర్ గారి 3వ వర్ధంతి సందర్భంగా కనీస వేతనాలు, చట్టం, ప్రభుత్వాల అమలుపై కార్యకర్తలకు అవగాహన కల్పించడానికి, తీసుకోబోవు పోరాటాల గురించి ఈ సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పాల్గొంటున్నారని ఈ సదస్సులో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కొరినారు.ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య,గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ,జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి,కూకుట్ల చొక్కాకుమారి,గుంటోజి శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, సల్లూరి కుమార్, జిల్లా కమిటీ సభ్యులు చింతకాయల నర్సింహ్మా, బొజ్జ బాలయ్య, కొండాపురం యాదగిరి,బోయ యాదయ్య, షానకొండ వెంకటేష్,దొడ్డి బిక్షపతి,పిట్టల శ్రీను, బొల్లెపల్లి కిషన్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లప్ప ఏసి లాడ్జి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,జూన్16 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం స్టేజి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్లప్ప ఏసి లాడ్జిను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందడం మంచి పరిణామామని, హైదరాబాదుకు సమీపంలో ఉన్న చౌటుప్పల్ దినదినం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నందున హొటళ్ల తో పాటు లాడ్జిల ఏర్పాటు అవసరమన్నారు. లాడ్జి నిర్వాహకులు గట్టు జానయ్యను చైర్మన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో గట్టు ఎల్లప్ప,కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,రామాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,చెరుకు లింగస్వామి,కానుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి సేవ చేస్తే దేశానికి సేవ చేసినట్లే

**జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్**



మిర్యాలగూడ టౌన్ జూన్ 16 (నిజం చెపుతాం)

సమాజంలోని అభాగ్యులకు అనాధలకు నిరాశ్రయులకు సేవ చేస్తే అది దేశానికి సేవ చేసినట్లు అవుతుందని జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునిర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా మిర్యాలగూడలోని కైరెలి పాఠశాలలో ఆదివారం జరిగిన జనయేత్రి ఫౌండేషన్ జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యా వైద్యం నిరుపేదలకు అందాలన్నా లక్ష్యంతో గత రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కులతలకతీతంగా అట్టడుగు పేదవారిని ఆదుకునే లక్ష్యంతో ఏర్పాటుచేసిన జనయేత్రీ ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిందని, సభ్యులు కూడా సహకరించి దుప్పట్ల పంపిణీ, ఆహారం,మాస్కులు ఉచిత మందులతో కూడిన ఆరోగ్య శిబిరాలు నిర్వహన,నోటు పుస్తకాల పంపిణీ, అన్ని మతాలపండుగలకు సంబంధించి నిత్యవసర సరుకులు కిట్టుపంపిణి, నిస్సాహాయకులకు ఆర్థిక సహాయం, పెళ్లి కానుక కిట్లు పంపిణి వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, షీ టీం ఏఎస్ఐ సబితా, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా వినపర్తి శ్రీనివాస్, ఆలిండియా యాక్టివ్ ఎన్జీవోస్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ ఎండి ఆరిఫుద్దీన్, మదియా, వరలక్ష్మి, జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**నల్లగొండ జిల్లా నూతన కమిటీ ఎన్నిక..**

నల్లగొండ జిల్లా జనయేత్రి ఫౌండేషన్ నూతన అధ్యక్షులు గా తుమ్మడం గ్రామానికి చెందిన ఏఎస్ఐ పల్లె కిషోర్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ బాలాజీ నాయక్ , కైరేలి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హైమద్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన అధ్యక్షులను లను పలువురు అభినందించారు.

**రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఎన్నిక...**

జనయేత్రి ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులుగా గాదె నరసింహ, దయాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి జజాల కృష్ణ, కోట సైదులు, కంచర్ల ఏకాంబర చారి, ఉదయ్ కిరణ్, అంజాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి భాష, విష్ణు, ఎస్ కే సైదా, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# నాణ్యమైన విద్యను మీరు అందించండి .. మౌలిక వసతులను నేను కలిపిస్తాను..





మిర్యాలగూడ టౌన్ జూన్ 16 (నిజం చెపుతాం)

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు %వ్రా% కన్వెన్షన్ నందు మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి -%దీూ=% గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొ,, జయశంకర్ సార్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో అత్యధికంగా పాల్గొన్న మిర్యాలగూడ నియోజకవర్గ ప్రభుత్వ ఉపాధ్యాయులు .. ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనమండలి సభ్యులు అల్గుబెల్లి నర్సిరెడ్డి గారు, మాజీ %మీూజ% పూల రవీందర్ గారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -%దీూ=% గారు మాట్లాడుతూ నేను నా ఈ పదవి కాలం అంతా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ హాస్పిటల్స్ అభివృద్ధి పైనే ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నాను అని అన్నారు.. ఈరోజు నిర్వహించిన ఈ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశం రానున్న రోజుల్లో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ కి పోటీగా ఉండాలి.. దానికి మీ ఉపాధ్యాయుల సహకారం చాలా అవసరం.. ప్రభుత్వ ఉపాధ్యాయులు అంటే ప్రైవేటు ఉపాధ్యాయుల కంటే కూడా ఎక్కువ విద్యా అర్హతలు, నైపుణ్య కలిగి ఉంటారు.. కావున మీరు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడితే నాణ్యమైన విద్యని అందించగలము అని అన్నారు.. ప్రభుత్వ పాఠశాలలో కావాల్సిన మౌలిక వసతులను మీకు అందించే బాధ్యత నాకు ఇవ్వండి అని అన్నారు.. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి లో 10/10 మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు ..

ఈ కార్యక్రమంలో %వీజూూ% గారు, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు మరియు %ఠా=ుఖ,ూఖుఖీ,ా=ుఖ ువశ్రీుఖఅస్త్రుఖుఖు, ,ు+ఖూ,ూఖ,ూఖూ% ఇతర ఉపాధ్యాయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు..

# యదేచ్ఛగా విద్యను వ్యాపారంగా మారుస్తున్న విద్యాసంస్థలు..

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.**



మిర్యాలగూడ టౌన్ జూన్ 16(నిజం చెపుతాం)మిర్యాలగూడ పట్టణంలో బహిరంగంగానే విద్యను వ్యాపారంగా మారుస్తున్న యాజమాన్యాలు... చూస్తూ పట్టించుకోని అధికారులు దేనికి సంకేతాలు ఇస్తున్నారు ఆలోచించుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ ఎంతో మందికి జీవనాధారంగా ఉన్న తరుణంలో వివిధ రాష్ట్రాల నుంచి అనేకమంది ప్రజలు వచ్చి ఉద్యోగాలు చేసుకుంటున్న వారి పిల్లల చదువులో నేషనల్ సిలబస్ కోసం చూస్తున్న సమయంలో కార్పొరేట్ విద్యాసంస్థలు నేషనల్ సిలబస్ పేరుతో విద్యాసంస్థలు స్థాపించి విద్యను వ్యాపారం కంటే ఘోరంగా ఫీజులు ,పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, ఎక్స్ట్రా యాక్టివిటీస్ పేరుతో పేద,మధ్యతరగతి ప్రజల రక్తం పీలుస్తున్నాయని ఆరోపించారు ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏమి పట్టనట్లు చోద్యం చూడడానికి ఏమీ ఆశించి స్వీకరించారో ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు ప్రైవేట్ విద్యాసంస్థలు అంటే వారి వ్యాపార సంస్థలుగా మారిన తీరు వారి సొంత సంస్థలు కాబట్టి అనుకుందాం మరి ప్రభుత్వ అధికారులు ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ ప్రైవేట్ వ్యక్తులకు మోకరిల్లడం ఎంత వరకూ సమంజసమో వారి మనస్సాక్షికి వదిలేస్తున్నామన్నారు అధికారులు వెంటనే స్పందించి విద్యాహక్కు చట్టం ప్రామాణికతను పాటించని విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో జిల్లా అధికారులు మరియు రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# పేదరికం వల్ల విద్యకు దూరం కావొద్దు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్



సంస్థాన్ నారాయణపురం జూన్16(నిజంచెవృతాం):సంస్థాన్ నారాయణపురం తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఏర్పాటు చేశారని పేదరికం వల్ల ఏ ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కావద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత ప్రభుత్వంతో పోలిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలకు మహార్దశ వచ్చిందని ప్రారంభం రోజే స్కూల్ యూనిఫామ్ లు పాఠ్యపుస్తకాలు అందించారు. అదేవిధంగా డిజిటల్ క్లాసులు కంప్యూటర్ల ఏర్పాటు నూతనంగా మంచినీటి సరఫరాలు,నాణ్యమైన విద్యను అందించే విధంగా ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతన జీవోను సవరించి రోజు కూలి 600 కు పెంచాలి




వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

మిర్యాలగూడ టౌన్ జూన్ 16 (నిజం చెపుతాం)

పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవోను వెంటనే సవరించి వ్యవసాయ కూలి రేట్లు పెంచాలని లితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం మిర్యాలగూడలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం, నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశ%శీ% లో అయన మాట్లాడుతూ 2012 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతన జీవోను సవరించి కూలి రేట్లు పెంచిందని 2014లో ఏర్పడిన టిఆర్ఎస్ ప్రభుత్వము 10 సంవత్సరాలు, పరిపాలించిన కనీస వేతన జీవోను రెండు సంవత్సరాలకు ఒకసారి మార్చాల్సి ఉన్న మార్చకుండా కేసీఆర్ ప్రభుత్వము వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. రెండు సంవత్సరాలకు ఓసారి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వేతన జీవోను సవరించి కూలి రేట్లు పెంచుతూ గ్రామాల్లో రెవిన్యూ అధికారుల ద్వారా ప్రచారం చేసి అమలయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వ్యవసాయ పేదల కుటుంబానికి సంవత్సరానికి 12వెల రూపాయలు అందిస్తామన్న హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 7 నెలలు పూర్తవుతున్న నేటికి అమలు చేయలేదని వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ పేరుతో ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పారు కానీ నేటికీ ఇళ్లస్థలాలు ఇవ్వకపోగా ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలి ఇవ్వకపోగా ఉన్న గుడిసెలను కూల్చివేసి, అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడంతో పాటు నిర్వాసితులను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కూలీలే ఉపాధి పనికి దూరం అయ్యే విధంగా పొమ్మనలేక పొగబెట్టిన విధంగా కొత్త కొత్త నిబంధనలను తెచ్చి, ఉపాధి హామీ చట్టాన్ని లేకుండా మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు పని ప్రదేశంలో రెండు సార్లు ఫోటోలు తీయడం ఆన్లైన్లో అప్లోడ్ చేయడం బ్యాంక్ అకౌంట్ లలో వేతనాలు వేయడం ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ ఉపాధి జాబ్ కార్డు అనుసంధానం చేయడం పేరు మీద పనిచేసే కూలీల సంఖ్యను కుదించే ప్రయత్నం చేస్తుందన్నారు. వివిద రాష్ట్రాలకు వేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం చేసిన పనికి నిధులు ఇవ్వకుండా పెండింగ్లో పెట్టిందని ఫలితంగా ఉపాధి పనికి పోతే వేతనాలు రావు అనే భయం కూలీలలో పెరిగిందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు . ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజా, జిల్లా కమిటీ సభ్యురాలు పెంట మల్ల సుకన్య, ఓగోటి పూలమ్మ, రెమిడాల బిక్షం, అందుగుల హనుమంతు, నాయకులు జటంగి సైదులు, మేతరి నాగరాజు, చౌకల పిచ్చయ్య, బొమ్మగాని చిన్న వెంకటయ్య, ఆదిమల్ల ఇందిరమ్మ, గురుజ నాగమ్మ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైనారిటీ సోదరులకు బక్రీద్ సరుకుల పంపిణీ



చౌటుప్పల్ జూన్ 16 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ 11 వార్డులో శ్రీ మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మసనం శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు బక్రీద్ పండుగ సందర్భంగా మైనార్టీ సోదరులకు నిత్యవసర సరుకులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ చిక్క నరసింహ పాల్గొని, మాట్లాడుతూ... చౌటుప్పల్ తొలి సర్పంచ్ మసనం లక్ష్మయ్య వారి మనవడు మసనం శ్రీనివాస్ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మసనం శ్రీను మాట్లాడుతూ మా తాత అయినటువంటి మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు బక్రీద్ సందర్భంగా నిత్యవసర సరుకుల పంపిణీ చేయడం ఆనందాన్ని కలిగించిందన్నారు. మునుముందు ఎన్నో సేవలు చేసి మా తాత పేరు చిరాస్థాయిగా ఉండేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిక్క నరసింహ,కోడి కృష్ణ,ఫౌండేషన్ సభ్యులు మసనం సబిత, మసనం మమత, మసనం వేణు,గుండు తిరుమలేష్,శ్రీకాంత్ మరియు మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అపురూప జైన నిశీధి శిల్పం ను గుర్తించిన కొత్త తెలంగాణ చరిత్ర బృందం



ఆలేరు జూన్ 16 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొల్లూరు గ్రామం పాటిగడ్డ మీద కొత్త తెలంగాణ చరిత్రబృందం సభ్యుడు కుండె గణేశ్ మరియు చిట్టొజు మణికంఠ చారి లు అపురూపమైన జైన నిశీధిని గుర్తించాడు. చతురస్రాకారంలో ఉన్న రాతి పలకమీద రెండు పాదాలు చెక్కబడివున్నాయి. కాని, ఎక్కడా లేని విధంగా ఆ పాదాల కింద రాతిపలక అంచులో ఎడమ చేతి మీద ఒరిగి పడుకుని ఉన్న ఒక స్త్రీశిల్పం ఉంది. ఇది జైనమతంలో సల్లేఖనాన్ని సూచిస్తుంది. జైనధర్మ శిల్పాలలో ఇటువంటి శిల్పం అపూర్వం. ఈ శిల్పం దొరికిన చోట దేవాలయ నిర్మాణ శిథిలాలు, ఒక చామరధారి జైన యక్షుని శిథిలశిల్పం కూడా లభించింది. కొల్లూరులోనే గతంలో చరిత్రబృందం సభ్యులు శ్రీరామోజు హరగోపాల్, మొరిగాడి లక్ష్మయ్యలకు జైనమునిస్తంభం దొరికింది. అలాగే ఈ పరిశోధనలో గ్రామస్థులు,ఎదునూరి బాను లు సహకరించారు.

## ఆర్థిక సాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



మాడుగుల పల్లి మండలం జూన్ 16 నిజం న్యూస్

మాడుగుల పల్లి మండలంలో ఇందు గు లా గ్రామంలో ఇటీవల మరణించిన పందిరి రాములు కుటుంబాన్ని పరామర్శించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సాయం విషయం తెలుసుకొని అందజేశారు మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు మంత్రాల కవిత వెంకటరెడ్డి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎటువంటి ఆపద వచ్చిన ఆదుకున్నందుకు సిద్ధంగా ఉందని గ్రామ శాఖ అధ్యక్షులు కళ్ళు శ్రీనివాస్ రెడ్డి మరియు మునుగోటి యాదయ్య బాల్నే ఇంద్రారెడ్డి కళ్ళు జగన్ రెడ్డి పందిరి సతీష్ పందిరి ఏడుకొండలు పాప కంటి రాజు పందిరి తిరుమలే ష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్... జైలుకు పోయే రోజు దగ్గరపడ్డాయి... ఖబర్దార్...

- చట్టం దృష్టిలో అందరూ... సమానులే.
- కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల. వెంకన్న మాదిగ




తుంగతుర్తి ప్రతినిధి జూన్ 16నిజం చెపుతాం

యాదాద్రి భద్రాది పవర్ ప్లాంట్ నిర్మాణం చతిస్గడ్ లోని విద్యుత్ కొనుగోలులి ఒప్పందాల్లో గత కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలలో అవకతవకలకు సంబంధించి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది ఇట్టి విచారణకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకరించకుండా ముందుగానే విచారణ అధికారి అయిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్కు 12 పేజీలతో కూడినటువంటి వివరణ ఇవ్వడం ఎంతవరకు సబాబు. మన మీద ఎవరైనా విచారణకు ఆదేశించినప్పుడు అట్టి విచారణ సహకరించి నిర్దోషిగా తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన అవసరం ఉన్నదని, కెసిఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న మాదిగ అన్నారు.

కాలేశ్వరం అవినీతి దళిత బంధు లో అవినీతి ఫోన్ టాంపరింగ్ ఈ రకంగా చెప్పుకుంటూ పోతే 10 సంవత్సరాల కాలంలో పచ్చి అబద్దాలు మోసపూరితమైనటువంటి మాటలతో ప్రభుత్వ పరిపాలన భ్రష్టు పట్టి వేల కోట్ల రూపాయలు దండుకొని, ఇచ్చినటువంటి ఏకైక మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు. నేనని విమర్శించారు. ఈరోజు మాట్లాడే విధానం గురిగింజ సామెతగా తను మాట్లాడే విధానం ఉంది. తను చేసిన పని యొక్క నిజాయితీని నిరూపించుకోమంటే కాంగ్రెస్ నాపై బి అర్ ఎస్ పార్టీ పై కుట్రతో బదునాము చేస్తుంది అని చెప్పడం నీకు తగుణ. ఇప్పటికీ అయిన అబద్ధపు మాటలతోటి బుకాయించాలని చూస్తున్న కేసీఆర్ రాబోయే రోజుల్లో నీకు తగిన గుణపాఠం జరుగుతుందని హెచ్చరిస్తున్నాం ఊచలు లెక్క పెట్టాల్సిన రోజులు ముందున్నాయి కేసీఆర్ ఖబర్దార్ అని హెచ్చరించారు.

## తొగర్రాయి గ్రామంలో గంగమ్మ తల్లి జాతర



కోదాడ రూరల్,జూన్16(నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో యాదవుల కుల దైవమైన గంగమ్మ తల్లి దేవత మూర్తి జాతర అంగరంగ వైభోగాలతో యాదవులందరూ, మరియు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దీప, దూప, నైవేద్యము లతో బోనాలు తీసుకొని మరియు వేయి ఒక్క నీటి బిందెలతో పసుపు కుంకుమలతో కలిసికట్టుగా వచ్చి అమ్మవారికి సమర్పించి ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమము గ్రామ పెద్దలు పెద్ద గొల్ల యాదవ్ అమరబోయిన పెద్దులు ఆధ్వర్యంలో జరిగినది ఇట్టి కార్యక్రమమునకు ముఖ్యులుగా అతిథులుగా లిక్కి వీరయ్య, జడ సోమయ్య, పోతురాజు నరసింహరావు, దొంగల లక్ష్మీనారాయణ అమర బోయిన శ్రీనివాసరావు, లిక్కి వెంకటయ్య, గుండెబోయిన రామారావు, లిక్కీ వల్ల రాజు, అమర బోయిన నాగరాజు,%ఐజం% ఉపేందర్. పోతురాజు గోపికృష్ణ, అమరబోయిన శ్రీను, కొట్టే రోషయ్య, లిక్కి పాపారావు, మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, అమ్మవారి భక్తులు, పాల్గొనడం జరిగినది.

## సూర్యాపేటలో ఘనంగా శ్రీ సంతోషిమాత బ్రహ్మోత్సవాలు..



సూర్యాపేట ప్రతినిధి జూన్ 16 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ సంతోషి మాత దేవాలయం ప్రతిష్టించబడి 28 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం ఘనంగా బ్రహ్మోత్సవము నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామున సంతోషిమాత శ్రీ సత్యసాంబశివుడు శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ సంతాన నాగదేవత శ్రీ మానస దేవి దేవతామూర్తులకు ప్రత్యేక పంచామృత అభిషేకములు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కలశ స్థాపన పూజ పుణ్యాహవాచనం మంటపారాధన పూజలు నిర్వహించారు. మహిళలచే సామూహికంగా కుంకుమార్చన, మల్లెల పూజా, గాజుల పూజ, పసుపు కొమ్ముల పూజ నిర్వహించారు. రుద్ర ,లలిత గణపతి హోమము నిర్వహించి మహా పూర్ణాహుతి నిర్వహించారు. శ్రీ సంతోషిమాత అమ్మవారికి త్రిభువన మహా సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించి బ్రహ్మోత్సవం పరిసమాప్తి చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవాలయ అర్చకులు భట్టారం వంశీకృష్ణ శర్మ, దరూరి కృష్ణమాచార్యులు, దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశ గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి కమిటీ సభ్యులు పబ్బా ప్రకాష్, భెలిదే అశోక్ , కొత్త మల్లికార్జున్ దేవరశెట్టి సోమయ్య,యమా వెంకటేశ్వర్లు ,బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టిసోమయ్య, మహంకాళి ఉపేందర్ ,ముదిరెడ్డి లింగారెడ్డి, నూకా రవిశంకర్ బ్రాహ్మ0డ్లపల్లి శివప్రసాద్ ముత్యాలమ్మ, పద్మ, కవిత, లీల, సూర్య కళ, ప్రభావతి రత్నమాల కనకరత్నం, జగదీశ్వరి విజయలక్ష్మి, మమత, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## బొంకూరి పట్టు వస్త్రా అలంకరణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 16 నిజం చెపుతాం

తుంగతుర్తి ధనలక్ష్మి ఫంక్షనాల్ లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంకూరి జలెందర్ కూతుర్ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవానికి ఆదివారం విచేసి ఆశీర్వదించిన తుంగతుర్తి శాసన సభ్యులు శ్రీ మందుల సామేలు తోపాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ సుంకర జనార్ధన్ ,మాచర్ల అనిల్, బొంకురి నాగయ్య ,రంజిత్, తదితరులు పాల్గొన్నారు

## అన్ని మతాలను గౌరవిద్దాం... ఐకమత్యాన్ని చాటుదాం.

- మేడే రాజీవ్ సాగర్ కు కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం మత సోదరులు
- మేడే రాజీవ్ సాగర్ (తెలంగాణ మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్)



మొదటి ప్రతినిధి జూన్ 16 నిజం చెపుతాం

తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన ముస్లిం పెద్దలువారి బక్రీద్ పండుగ సందర్భంగా ఇదే గ్రామ వాస్తవ్యులుతెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ గారిని కలసి గ్రామంలోని మసీదుకు పెయింటింగ్ వేయించమని కోరగా.. వెంటనే స్పందించిన మేడే రాజీవ్ సాగర్ తన సొంత ఖర్చులతో మసీదు అంతటికి పెయింట్ వేయించడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మతాలను గౌరవించాలని ప్రజలందరూ శాంతిగా ఐకమత్యంగా ఉండాలని కోరుతూ ముస్లిం సోదరులందరికీ ముందుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు దేశంలో రాష్ట్రంలో హిందూ, ముస్లిం సోదరులు అన్నదమ్ముల వలె కలిసుండాలని కోరారు. అలాగే ముస్లిం పెద్దలు మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించి పనిపూర్తి చేసిన రాజీవ్ సాగర్ కృతజ్ఞతలు తెలియజేశారు..


## పాల కేంద్రం చైర్మన్ గా పోడేటి మల్లయ్య ఎన్నిక



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 16 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం చైర్మన్ గా పోడేటి మల్లయ్య ఆదివారం ఎన్నికయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు నూతన చైర్మన్ ను, పూర్వపు చైర్మన్లను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ సొసైటీ బలోపేతానికి, పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## 18వ తారీఖున సీతారామ శివాలయం దుర్గ భవాని దేవాలయం మొదటి వార్షికోత్సవం



పెన్ పహాడ్ జూన్ 16 నిజం చెపుతాం:

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామములో నూతనముగా శ్రీ సీతారామచంద్ర స్వామి, శివాలయం, దుర్గాభవాని ,దేవాలయం మొదటి వార్షికోత్సవం 18 వ తారీఖున వేద పండితులు చే పచ్చని తోరణ అలంకరణ అగ్ని హోమం, విగ్నేశ్వర పూజా కార్యక్రమం, జలబిందలచే అభిషేకం, దేవతమూర్తులకు నూతన వస్త్ర అలంకరణ, జరుగుతుందని దేవాలయ నిర్మాణ కర్త బిట్టు నాగేశ్వరరావు తెలిపినారు ఈ సందర్భమున ఆయన మాట్లాడుతూ నూతన దేవాలయం నిర్మాణం జరిగి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భమున మొదటి వార్షికోత్సవం వేద పండితులచే అంగరంగ వైభవంగా జరిపించటం జరుగుతుందని ఆయన తెలిపినారు ఈ కార్యక్రమంలో ధూపహాడ్ గ్రామ ప్రజలు అందరూ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని గ్రామ ప్రజలకు ఆయన తెలిపినారు ఈ కార్యక్రమంలో వేద పండితులు ఇటువంటి హరిప్రసాద్ శర్మ గ్రామంలో భక్తమండలి భాజా భజంత్రీలతో కోలాటాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్టు దేవాలయ నిర్మాణ కర్త బిట్టు నాగేశ్వరరావు తెలిపినారు.

## రామమందిర్ నిర్మించిన అయోధ్యలో ఓటమిపాలైన బిజెపి

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**




గరిడేపల్లి జూన్ 16 (నిజం చెపుతాం)

మత తత్వ బిజెపి రామమందిర్ నిర్మించిన అయోధ్యలోనూ ఓటమిపాలైందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం గరిడేపల్లి మండలం ఎల్బీనగర్ లో గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల పార్టీ సభ్యుల శిక్షణ తరగతుల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతత్వాన్ని రెచ్చగొట్టి 400 సీట్లు సాధిస్తామని గొప్పలు పలికిన మోడీ సొంతంగా అధికారం చేపట్టలేక టిడిపి, ఆర్జెడి లను కలుపుకొని అధికారంలోకి వచ్చారని ఉత్తరాది రాష్ట్రాల్లోనూ మోడీ అనుకున్న విధంగా సీట్లు రాలేదన్నారు. రాష్ట్రంలో అధికార టీఆర్ఎస్ నేడు అడ్రస్ లేకుండా పోయిందన్నారు. కమ్యూనిస్టులం అధికారం ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిరంతర పోరాడుతామన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేందుకు ప్రతి కార్యకర్త సైదాంతికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు పార్టీ కమిటీ సభ్యులు మండల కార్యదర్శిలు ప్రకాష్, ఎస్ కే యాకూబ్, నగేష్, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, సిరికొండ శీను, వివిధ మండల నాయకులు వరలక్ష్మి, సుశీల, మచ్చ సోమయ్య, సుంకరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, పగడాల మటేష్, దోసపాటి బిక్షం, మాజీ సర్పంచ్ ధనమూర్తి, బోయిల్ల అర్జున్, రామ్మూర్తి, సైదులు, అంబటి బిక్షం, శీను, నాగయ్య, మట్టయ్య, బిక్షం తదిరులు పాల్గొన్నారు.

## కోదాడ బస్టాండ్ వద్ద ప్రయాణికులు ఆందోళన



కోదాడ,జూన్16(నిజం చెపుతాం)

సకాలంలో బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పట్టణాలకు సైతం అదే పరిస్థితి ఏర్పడింది. కోదాడ నుండి ఖమ్మం వివిధ పనుల నిమిత్తం రోజు వందల మంది ప్రయాణికులు గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రజలు సైతం వెళుతుంటారు. కానీ ఖమ్మం ప్రయాణికులను చేరవేసేందుకు బస్సుల సంఖ్య తక్కువగా ఉండటంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఈ తాకిడి మరింత పెరిగింది. ఆదివారం కోదాడ నుండి ఖమ్మం వెళ్లేందుకు గంటల తరబడి పట్టణంలోని బస్టాండ్లో వేచి చూసిన బస్సులు రాకపోవడంతో విసుగు చెందిన ప్రయాణికులు విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎందుకు బస్సులపై సంఖ్య పెంచడం లేదంటూ అధికారులను నిలదీశారు. పోలీసుల జోక్యం చేసుకొని ప్రయాణికులకు సద్దిచెప్పి ఆందోళన విరమింప చేశారు.ఇదే విషయంపై ఆర్టీసీ డీఎం కు ఫోన్ చేయగా బస్సు లు పంపించి 10 నిమిషాల్లో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేస్తామని అన్నారు.

## విధి నిర్వహణతో పాటు ప్రజలకు సేవ చేయాలని దృక్పథంతో డ్యూటీ నిర్వహిస్తున్న ఏఎస్ఐ వెంకటేశ్వర్లు

కోదాడ,జూన్16(నిజం చెబుతాం)



పోలీస్ శాఖ వీధుల్లో అత్యంత కష్టపూరితమైన ట్రాఫిక్ విధులు సవాల్ తో కూడుకున్నవి రోజంతా ఎండ వాన దుమ్ము దూళి లెక్కచేయకుండా అంకితభావంతో పనిచేస్తూ కోదాడ పట్టణంలో ట్రాఫిక్ ఏఎస్ఐ కొంగల వెంకటేశ్వర్లు ఆదర్శంగా నిలుస్తున్నారు విధి నిర్వహణకు అంకితమై పోలీస్ శాఖకు వన్నె తెస్తున్నారు ప్రతిరోజు రద్దీగా ఉన్న ప్రదేశాలలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ అలాగే మానవసేవే మాధవసేవ అంటూ చిన్నపిల్లలు వృద్ధులు రోడ్డు దాటాలంటే ఇబ్బందులు పడుతుంటారు కాగా ఈ నేపథ్యంలో వృద్ధురాలు రోడ్డు దాటడానికి ఇబ్బంది పడుతుంటే ఇది గమనించిన ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు ఆ వృద్ధురాలని చేయి పట్టుకొని రోడ్డు దాటించారు ఇటు వృత్తికి అటు మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు.వృద్ధులు చిన్నపిల్లలు ప్రమాదాలకు గురికాకుండా సురక్షితంగా ఇంటికి చేర్చడమే తమ లక్ష్యమని మానవసేవే మాధవ సేవ అని ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కొనియాడారు ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు చేస్తున్న సేవలను ప్రజలు అభినందిస్తున్నారు.

## ఎమ్మెల్యే గోరంట్లను కలిసిన మంత్రి కందుల దుర్గేష్



రాజమహేంద్రవరం రూరల్:జూన్ 16(నిజం చెపుతాం న్యూస్) రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదివారం ఉదయం రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోరంట్ల.... కందుల దుర్గేష్ ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని సాదరంగా ఆహ్వానించారు.మంత్రి పదవి చేపట్టినందుకు ఆయనకు పుష్పగుచ్చం అందించి వారి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అదే విధంగా మంత్రి కందుల దుర్గేష్ కూడా రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గోరంట్ల ఇచ్చిన తేనేటి విందును కందుల స్వీకరించారు....

## షుగర్ వ్యాధి పట్ల ప్రజలు తప్పక అప్రమత్తంగా ఉండాలి.. స్పందన హాస్పిటల్..డాక్టర్ బషీర్...



ధర్మవరం జూన్ 16 (నిజం చెపుతాం) పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు షుగర్ వ్యాధి పట్ల తప్పక అప్రమత్తంగా ఉండాలని, తద్వారా ఆరోగ్యం కుదుటపడే అవకాశం ఉందని స్పందన అధినేత డాక్టర్ బషీర్, సతీమణి డాక్టర్ సోనియా తెలిపారు. ఈ సందర్భంగా వారు జాతీయ మధుమేహ వ్యాధి వారోత్సవాలు సందర్భంగా వాళ్ళ విషయాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మధుమేహం (షుగర్ వ్యాధి) వయసుతో నిమిత్తం లేకుండా అందరికీ ఆ వ్యాధి వస్తుంది అన్నారు. యుద్ధ వయసులో ఉన్న వారిలో ఎక్కువగా ఈ వ్యాధి ప్రభావం చూపుతుందని, మధుమేహ సమస్యల నివారణకు అధిక ప్రమాద జనాభాలో రక్తంలో చక్కెరలను క్రమం తప్పకుండా పరీక్షించడం చాలా ముఖ్యమన్నారు. మధుమేహం యొక్క లక్షణాలు అస్పష్టంగా ఉంటాయని, జీవన శైలిలో మార్పులు చేయాలని, జాగింగ్,ఆటలు ఆడటం మితమైన తీవ్రతతో కూడిన వ్యాయామం చేయాలని తెలిపారు. మనిషి రక్తంలో గ్లూకోస్ శాతం సాధారణ కన్నా ఎక్కువగా ఉండే స్థితిని మధుమేహ వ్యాధి (డయాబెటిస్) అని అంటారని తెలిపారు. ఈ వ్యాధి అనేక రకాలుగా ఉంటుందని టైప్ వన్ డయాబెటిస్, టైప్ టు డయాబెటిస్, గర్భిణీ స్త్రీలలో డయాబెటిస్, ఇతర కార్యాలయం వల్ల వచ్చే డయా బే టిష్ ఉంటాయన్నారు. ఈ వ్యాధి శరీరంలో ఉన్నప్పటికీ దాని లక్షణాలు బయటపడడానికి కొన్నిసార్లు దాదాపు 5 సంవత్సరాల పైనే పట్టవచ్చునని తెలిపారు. కావున లక్షణాల కోసం ఎదురు చూడకుండా అప్పుడప్పుడు రక్తంలో గ్లూకోస్ పరీక్షలు చేయించుకోవడం చాలా మంచిది అని తెలిపారు. తద్వారా ముందుగానే డయాబెటిస్ ను గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. ఈ వ్యాధి ఉన్నవారు ఆహారం పట్ల సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సిరంజి ద్వారా, పెన్ ద్వారా లేక పంపు ద్వారా వేసుకోవాల్సి ఉంటుందని స్వయంగా వేసుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. ప్రతినెల వైద్యున్ని సంప్రదించాలని, అవసరమైతే ఫోన్ ద్వారా అయినా కూడా సంప్రదించి బీపీ చెక్ చేయించుకోవాలని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలలో ఎక్కువ దప్పిక, ఎక్కువ ఆకలి, ఎక్కువ మూత్ర విసర్జన, బరువు తగ్గడం లాంటివి అని తెలిపారు. ఇన్సులిన్ వాడకపోతే డయాబెటిస్ లో కిటో ఆసిటోసిస్ అనే ప్రమాదకర స్థితి ఏర్పడుతుందని తెలిపారు. సాధారణంగా 45 సంవత్సరాలు పైబడిన వారిలో గాని, అంతకన్నా చిన్నవయసులో కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అవసరమైన సమయాలలో తప్పక అనుకూలమైన ఆసుపత్రిలో రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ వ్యాధి ఉన్నవారు ఆహారాన్ని ఒకే మారుకాకుండా పలుమార్లుగా విభజించుకొని భుజించాలని తెలిపారు. బ్రేక్ ఫాస్ట్ ను రెండు సమాన భాగాలుగా రెండు గంటలు తేడాతో కూడా భుజించవచ్చునని తెలిపారు. మహిళల్లో గర్భం దాల్చిక ముందే డయాబెటిస్ ఉంటే, గర్భం రాక మునుపే రక్తంలో గ్లూకోజులు నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. మూత్రపిండాలు, కన్ను, రెటీనా, రక్తపోటులు పరీక్షించుకోవాలని, ఒకవేళ రెటీనోపతి పెరిగే అవకాశం ఉన్నందున తరచూ రెటీనా పరీక్షలు కూడా చేయించుకోవాలని తెలిపారు. కావున ప్రజలు పై విషయాలను తప్పక పాటించి ఆరోగ్యాన్ని పదిలంగా చేసుకోవాలని తెలిపారు.

## యోగ అవగాహనపై ర్యాలీ.. యోగ ఆర్గనైజర్ నరసింహులు...



ధర్మవరం జూన్ 16 (నిజం చెపుతాం) స్థానిక పట్టణంలో ఈనెల 21వ తేదీ నాడు శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక వివేకానంద కేంద్రం యోగా ఆర్గనైజర్ పి నర్సింహులు ఆధ్వర్యంలో యోగా ర్యాలీ పట్టణ ప్రజలు యోగా మీద అవగాహన కోసం( యోగ అవేర్నెస్ కోసం) బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అని యోగ ఆర్గనైజర్ నరసింహులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 21వ తేదీ యోగ డే సందర్భంగా పట్టణంలోని యోగ సెంటర్లు సంయుక్తంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఉదయం ఆరు గంటల నుండి ఏడు గంటల 30 నిమిషాల వరకు కామన్ యోగ ప్రోటోకాల్ ప్రకారం యోగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆధ్యాత్మిక యోగ కేంద్రం ప్రెసిడెంట్ గుర్రం వేణుగోపాల్ , టీచర్ నాగరాజు, సుబ్బయ్య శెట్టి, మోహన్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, సూర్య నారాయణ, కమిటీ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. యోగా మీద ఆసక్తి ఉన్నవారు, పట్టణ ప్రజలు అందరూ పాల్గొనాలని విజయవంతం చేయాలని వారు కోరారు.

## వైద్య ఆరోగ్య శాఖామంత్రిగా సత్య కుమార్ యాదవ్ పదవీ బాధ్యతలు స్వీకరణ..

**నియోజకవర్గ నాయకులు, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తల హర్షం వ్యక్తం చేసిన వైనం.**



ధర్మవరం జూన్ 16 (నిజం చెపుతాం) ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సత్య కుమార్ యాదవ్ ఎన్ డి ఏ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు వెలగపూడి సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా కుటుంబ సభ్యుల నడుమ, ఎన్ టి ఏ కూటమి పార్టీ నాయకుల నడుమ బాధ్యతలను సంతకం చేసి స్వీకరించారు. తొలుత కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా నన్ను నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, అదేవిధంగా మా రాజకీయ గురువు ప్రధానమంత్రి మోడీ ఆశీస్సుల మేరకు అందరికీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ ఆసుపత్రుల కన్నా మెరుగైన వైద్యం అందిస్తానని, ప్రతి పేదవానికి వైద్య విషయంలో అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్యమే మా ప్రధాన లక్ష్యంగా తాను పనిచేస్తానని తెలిపారు. ఎన్డీఏ పాలనలో అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని తెలిపారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తప్పక బాధ్యతగా నా విధులు నిర్వర్తిస్తానని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో అక్రమాలు జరిగాయని, ఆరోగ్యశ్రీ అవకతవకలపై శ్వేత పత్రం విడుదల చేస్తామని, నిదుల వినియోగంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధికారులు, బంధుమిత్రులు, ధర్మవరం నియోజకవర్గం ఎన్డీఏ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలందరికీ నాణ్యమైన నిత్యావసర సరుకులను అందిస్తాం.. ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి.



ధర్మవరం జూన్ 16 (నిజం చెపుతాం) ప్రజలందరికీ నాణ్యమైన సరియైన దూకంతో ఉండిన నిత్యావసర సరుకులను తప్పక పంపిణీ చేస్తామని ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని చెన్నై కొత్తపల్లి, ధర్మవరం, ముదిగుబ్బ మండలాలలోని స్టాక్ పాయింట్స్ ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ పాయింట్ లో ఉన్న కందిపప్పు, నూనె, ల్యాండ్ మై గా చెక్ చేయడం జరిగిందని తెలిపారు.పంచదార యొక్క నిల్వ రిజిస్టర్ ను కూడా తనిఖీ చేసి, అక్కడక్కడ ఉన్న వాటిని తూకాలను చూసి పరిశీలించారు. ఎక్కడ ఎటువంటి పొరపాటు లేకుండా హెచ్చు,తగ్గులు తూకం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్టాక్ పాయింట్ సిబ్బందికి ఆదేశించడం జరిగిందని తెలిపారు. మా పరిశీలల్లో ఎటువంటి లోపాలు లేవని, ఉన్న విషయాన్ని కలెక్టర్ కార్యాలయానికి పంపడం జరుగుతుందని తెలిపారు. మున్ముందు కూడా తనిఖీలు నిర్వహించి, ప్రజలకు సరి అయిన తూకంతో నిండిన నిత్యవసర సరుకులను, తప్పక పంపిణీ చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు లక్ష్మీదేవి, శారద, రమాదేవి, అంపయ్య, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు చింపిన దుండగులకు పిండ ప్రధానం చేసిన జనసేన పార్టీ నాయకులు...



ధర్మవరం జూన్ 16 (నిజం చెపుతాం) జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణం లోని 9 వ వార్డు గుడ్డిబావి వీధికు చెందిన జనసేన పార్టీ నాయకుడు అడ్డగిరి శ్యామ్ కుమార్ రాష్ట్రంలో ఘన విజయంతో కూటమి ప్రభుత్వం అలాగే ధర్మవరంలో ఎమ్మెల్యేగా సత్య కుమార్ యాదవ్ గెలిచిన సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డికి,ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు అది చూసి కొందరు దుండగులు సహించలేక వాటిని చింపి వేయడంతో ఇంకోకసారి ఇటువంటి సంఘటన జరగకుండా ఉండడం కోసం ఎవరైతే ఫ్లెక్సీలు చింపి వేశారో వారికి జనసేన పార్టీ నాయకులు పురోహితునితో పిండ ప్రధానం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు,వీర మహిళ చిన్నూరు కొండా దుర్గమ్మ,ముత్యాలప్ప,కార్య నిర్వహణ కమిటీ సభ్యులు కోటికి రామంజి,కడపల సుధాకర్ రెడ్డి,భవాని శంకర్,తలారి ప్రతాప్,షఫీ హైదరాబాద్,దాసరి లక్ష్మీనారాయణ,అఖిల్ రాయల్,భగవాన్,రామ్ చరణ్,ప్రవీణ్ యాదవ్,మరియు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు హర్షం.. రైతు సంఘం శ్రీ సత్యసాయి జిల్లా సమితి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి- జే వి రమణ.



ధర్మవరం జూన్ 16 (నిజం చెపుతాం) ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రద్దు చేసినందుకు ఏపీ రైతు సంఘం శ్రీ సత్యసాయి జిల్లా, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వి. రమణ హర్షం వ్యక్తం చేస్తూ తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ,ప్రజలకు అనేక రకాలుగా నష్టాలు, ఇబ్బందులు కలిగే విధంగా భూ హక్కుల చట్టం అమలు చేసేందుకు గత ప్రభుత్వం ప్రయత్నం చేసినదని ,ఆ యొక్క చట్టం వలన రైతులకు ,ప్రజలకు అనేక రకాలుగా ఇబ్బందులు ఉంటాయన్న విషయాన్ని మొదటగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి గుర్తించి, ఆ చట్టాన్ని రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ,నిరసనలు నిర్వహించడం జరిగిందన్నారు.ప్రభుత్వానికి అనేక రూపాలలో విజ్ఞప్తులు చేయడం జరిగిన ఫలితం లేదని తెలిపారు .కానీ గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేసిన విజ్ఞప్తులను, ఆందోళనలను పెడచెవిన పెట్టిందని, అప్పట్లోప్రతిపక్షంలో ఉన్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ వలన రైతులు, ప్రజలు ఇబ్బందులు పడతారని గుర్తించి,ఎన్నికల ప్రచారంలో భాగంగా మేం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అధికారం లోకి రాగానే చెప్పిన హామీ ప్రకారంగా ఆ చట్టాన్ని రద్దు చేయడం నిజంగా అభిలాష నియమన్నారు.ల్యాండ్ టైటాలింగ్ యాక్ట్ రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు, అనేక రూపాలలో ఆందోళన కార్యక్రమాల్లో నిర్వహించి, రైతుల పక్షాన, ప్రజల పక్షాన నిలిచినందుకు వారికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా బ్యాంకులలో ఉన్న అన్ని రకాల అప్పులను మాఫీ చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, సాగు కోసం అధనంగా అప్పులు చేస్తున్నారని, సాగు కోసం ప్రతి రైతు వారికున్న బంగారం బ్యాంకులలో తాకట్టు పెట్టడం జరుగుతున్నదని , పంటలకు గిట్టుబాటు ధరలు లేక బ్యాంకులలో ఉన్న బంగారంను విడుదల చేసుకోలేక ,వారి పిల్లలకు వివాహాలు చేయలేక మానసికంగా ఆందోళనలకు గురి అవుతున్నారని బాధని వ్యక్తం చేశారు. కావున ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులు వలసలు వెళ్లకుండా, ఆత్మహత్యల పరంపర కొనసాగకుండా ఉండడానికి చర్యలు చేపట్టాలని ,రైతులకు అవసరమైన ఉచిత విద్యుత్తును అందించి ,విత్తనాలను ,ఎరువులను డ్రిప్ ఇరిగేషన్ సిస్టం 90 శాతము సబ్సిడీతో సబ్సిడీ అందించి రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాలని, బ్యాంకులలో రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, అదేవిధంగా డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేసి, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని తెలిపారు. 50 సంవత్సరాలు పూర్తయిన ప్రతి రైతుకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వం ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు సాగు సాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగినది అని తెలిపారు. ఆ విధంగా కాకుండా సాగు సాయం కింద ప్రతి ఎకరంనకు పదివేల రూపాయలు సాయం చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎన్జీవో హెూమ్ తాలూకా కార్యదర్శిగా ఏకగ్రీవ ఎంపిక...



ధర్మవరం జూన్ 16 (నిజం చెపుతాం) పట్టణంలోని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ హెూమ్ లో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గత కొన్ని నెలలుగా కార్యదర్శి బదిలీ కావడంతో, ఆ పోస్టును తాడిమర్రి తాసిల్దారుగా పనిచేస్తున్న సి. భాస్కర్ రెడ్డిని ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాకిచ్చిన ఈ పదవిని బాధ్యతగా స్వీకరిస్తూ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తూ పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం నూతన ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని రకాలుగా అండగా ఉండాలని వారు కోరారు. అనంతరం భాస్కర్ రెడ్డిని ఎన్జీవో హెూం కార్యవర్గం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో హెూం సభ్యులు పాల్గొన్నారు.

# ఖుర్బానీ ప్రధాన ఉద్దేశం పేదల ఆకలి తీర్చటం

**ఇస్లాంలో ఉన్న పర్వదినాలన్నీ పేదవారితో ముడిపడి ఉన్నవే..!**

**ప్రముఖ కవి అరిముల్లా..!!**



వినుకొండ టౌన్, జూన్ 16(నిజం చెపుతాం) ఇస్లాంలో ఉన్న పర్వదినాలన్నీ పేదవారితో ముడిపడి ఉన్నవేనని వినుకొండ కు చెందిన ఉపాధ్యాయులు ప్రముఖ కవి కరిముల్లా తెలిపారు. బక్రీద్ పర్వదినం విశిష్టత గురించి వివరించారు. నమ్రూద్ రాజరికంపై ఇబ్రహీం అలైహిస్సలాం తిరుగుబాటు నాటి రాజరికం పునాదుల్ని కదిలించివేసిందని దైవం మనిషిని సృష్టించాడు మతాన్ని సృష్టించలేదన్నారు. ప్రవక్తల ద్వారా మార్గాన్ని చూపించాడని. మారణహెూమాన్ని కోరుకోలేదని మనిషి సంపదపై, అధికారంపై తన గుత్తాధిపత్యం కోసం మతం, జాతి, ప్రాంతం, భాష పేరుతోనో, సామ్రాజ్యవాద భావాలతోనో తన దోపిడీ, పెత్తందారీతనంతో సామాజిక, ఆర్థిక అసమానతలను పెంచి బలవంతుడు, బలహీనులు, పాలకుడు, పాలితులు అనే వర్గాలను తయారు చేసాడన్నారు. బక్రీద్ గురించి ఆయన మాటల్లో ఇస్లాంలో ఖలీఫా(ప్రతినిధి)అనే పదం ఉంటుంది. పాలకుడు చక్రవర్తి, రాజు ఇలాంటి పదాలు లేవు. ఈ భావజాలంతోనే ప్రవక్తలు బలహీనుల పక్షం వహించి “మీరు తలవంచాల్సింది సమస్త విశ్వాన్ని సృష్టించి జనన మరణాలకు అతీతుడైన ఆ ఒక్క దైవానికే తప్ప మరే ఆధిపత్య శక్తికి తలవంచరాదని ప్రబోధించారు” వారి హక్కుల కోసం ప్రజా చైతన్యాన్ని నిర్మించారు. ఇస్లాంలో ఉన్న పర్వదినాలన్నీ పేదవారితో ముడిపడి ఉన్నవే. దురాచారాలను నిర్మూలించి మనిషిలో అచంచలమైన విశ్వాసాన్ని, ఏకేశ్వరత్వాన్ని, త్యాగ గుణాన్ని పెంపొందించేవే. హజ్రత్ ఇబ్రహీం అలైహి కాలం వరకూ నాటి సమాజాల్లో నరబలి అనే దురాచారం ప్రబలంగా ఉండేది. బలవంతులు బలహీనుల్ని పశువుల్లా కొని తమ మొక్కులకై బలిచ్చేవారు. ఈ దురాచార నిర్మూలన బక్రీద్ లక్ష్యాలలో ఒకటి. ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం దేవుని ఏకేశ్వరత్వాన్ని స్థిరంగా నాటి ఆ మార్గంలో ఎదురైన కఠిన పరీక్షలను ఎదుర్కొని విజయులైన ప్రవక్త. దైవం నరబలి అనే దురాచారాన్ని నిర్మూలించదలిచి ఓ కఠిన పరీక్షకు ఇబ్రహీం ప్రవక్తను గురిచేసాడు. నీకు అత్యంత ప్రియమైన కుమారుడు హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాంను బలివ్వు అంటూ పరీక్ష పెట్టాడు. ఓ వైపు దైవాజ్ఞ ,మరో వైపు లేక లేక కలిగిన కుమారునిపై పెంచుకున్న ప్రేమ .అయినా సరే దైవాజ్ఞకు కట్టుబడి బలిచ్చేందుకు సిద్ధ పడి కుమారుని అనుమతి కోరగా దైవాజ్ఞ అయితే మీ చిత్తం అన్న కుమారుడు. మార్గమధ్యంలో ఎన్నో ప్రలోభాలు ముందుకొచ్చినా తిరస్కరించిన ఇబ్రహీం ప్రవక్త. ఆ అచంచలమైన త్యాగానికి పకృతి విస్తుపోయింది. బలిపీఠంపై ఉన్న ఇస్మాయిల్ అలైహిస్సలాం శిరస్సు స్థానంలో ఓ మేకను ఉంచి నరబలి అనే దురాచారాన్ని దైవం శాశ్వతంగా నిషేధించటం జరిగింది. ప్రవక్త హృదయం సేద తీరింది.దేవుడి పేరుతో అప్పటి వరకూ ప్రపంచంలో ఉన్న నరబలి అనే దురాచారం కొట్టివేయబడింది. అల్లాహ్ దయామయుడు. మానవజాతికి ఇదే నా సందేశం అని ప్రవక్త ప్రకటించారు. ఖుర్బానీ అంటే త్యాగం. బక్రీద్ రోజున మీరిచ్చే పశువుల రక్తమాంసాలు నాకు చేరవు. మీ భయభక్తులు తప్ప. పేదసాదలకు పంచి పెట్టండి అనేది దైవాజ్ఞ. ఇబ్రహీం అలైహిస్సలాం త్యాగానికి గుర్తుగా,నరబలిని నిర్మూలించిన దైవాన్ని స్మరిస్తూ ముస్లింలు ఈదుల్ అజ్హా (బక్రీద్) జరుపుకుంటారు. ఆ రోజు జిబాహ్ చేసిన పశువు మాంసాన్ని తమ తోటి పేదసాదలకు పంచి పెడ్తారు. ఖుర్బానీ ప్రధాన ఉద్దేశం బలి కాదు. పేదల ఆకలి తీర్చటం. పేదలకు పౌష్టికాహారం అందించడం.నాటి నమ్రూద్ దుష్ట పాలకునిపై అన్ని రాజ్యహింసల్ని ఎదుర్కొని, సకల బలహీనతల్ని జయించి ప్రజా చైతన్యాన్ని నిర్మించిన గొప్ప విప్లవ ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం. ఈ స్ఫూర్తినే తదనంతర ప్రవక్తలు అందించారు.ఇబ్రహీం ప్రవక్త అనంతరం వందల సంవత్సరాల తర్వాత జన్మించిన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం. కనుక ఇస్లాం స్థాపకులు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అని యూరోపియన్లు చెప్పే చరిత్ర నిజం కాదు. ఇస్లాంను పరిమితం చేసే కుట్ర. ప్రవక్త ముహమ్మద్ (స)కు ముందున్న ప్రవక్తలు బోధించింది ఇస్లాంనే వీరు వీరిని అనుసరించిన వారందరూ ముస్లింలే. దేవుని ఏకత్వాన్ని ప్రబోధించి ప్రవక్తల మార్గాన్ని అనుసరించిన అన్ని కాలాల,అన్ని సమాజాల ప్రజలను అరబ్బీ భాషలో ముస్లింలు (దైవ విధేయులు) అన్నారు.వీరి ధర్మాన్ని అరబ్బీలో ఇస్లాం (శాంతి, సన్మార్గం,దైవానికి అంకితమవటం) అని అన్నారు. ఆయా స్థలం, కాలాల్లో వీరు వీరి అనుసరణ ధర్మం ఆయా స్థానిక భాషల్లో వివిధ పేర్లతో పిలవబడి ఉండవచ్చు. పవిత్ర ఖుర్ఆన్ అరబ్బీలో అవతరించింది కనుక అరబ్బీలో ఇస్లాం, ముస్లింలు అని సంబోధించింది. అంతే తప్ప ఇస్లాం అనేది ప్రపంచంలోని అన్ని జాతులకు సంబంధించిన మార్గం. ముస్లిం అనేది ఒక జాతి కాదు ఒకవిశ్వాసం. దీనికి బక్రీద్ ఒక సాక్ష్యం. మనుషులంతా ఒక్కటే. ఆ ఒక్క దైవానికే తప్ప భూమిపై మరెవరికీ తలవంచరాదని,ఎట్టి ప్రలోభాలకు గురి కారాదని,ఎన్ని కష్టాలెదురైనా సత్యంపై స్థిరంగా నిలబడాలని ఈదుల్ అజ్హా సందేశమిస్తుంది. దురాచారాలను నిర్మూలించి, కులమతాల చట్రాలను దాటి సకల మానవజాతి ఏకం కావాలని బక్రీద్ పిలుపిస్తోంది. ఇస్లామియా ఆచరణను కేవలం నమాజులకే పరిమితం చేసుకుని తతిమ్మా జీవితాన్ని ప్రలోభాలకు గురి చేస్తే ఉపయోగం ఏముంటుంది ? దైవానికే భయపడే వాడు ప్రపంచంలోని ఏ దుష్ట శక్తులకు, ఆధిపత్య శక్తులకు తలవంచడు. దైవం ముందు తలవంచని వాడు ఈ ప్రపంచంలోని ప్రతి దానికీ బానిసేనని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు కవి కరిముల్లా.

## పోలీసులు మెదక్ పట్టణం లో శాంతి భద్రతలు కాపాడండి



జూన్ 16(నిజం చెపుతాం) పోలీసులు నిష్పక్షపాతం గావ్యవహరించాలి అనియు మెదక్ పట్టణంలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు కాపాడాలని ఆదివారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు పోలీసులకు సూచించారు. శనివారం అల్లరి మూకలు సృష్టించిన దాడులను తెలుసుకొని, మెదక్ పట్టణ క్యాంప్ కార్యాలయానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు హుటాహుటిన చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతా నల్లపోచమ్మ బండ్ల కార్యక్రమంతో పాటు, సోమవారం జరిగే బక్రీద్ పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే రోహిత్ రావు విజ్ఞప్తి చేశారు.ఏలాంటి అవాంఛనీయ దుర్ఘటనలు జరగకుండా, పోలీసులు నిరంతరం గస్తీ ఖాయాలని ఆయన ఆదేశించారు. అల్లరి మూగల దాడుల పట్ల మెదక్ ఎమ్మెల్యే విచారాన్ని వ్యక్తపరిచారు. ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా పోలీసులు నిష్పక్షవాతం గా వ్యవహరించి మెదక్ ప్రజలందరికీ న్యాయం చేయాలని ఆయన సూచించారు

## జోయాలూక్కాస్ లో ప్రత్యేక తగ్గింపు ధరలు..!



జూన్ 16(నిజం చెపుతాం)

జోయాలూక్కాస్ బంగారు నగల షోరూం లో కష్టమర్ల కోసం ప్రత్యేక డిస్కౌంట్ లు ఏర్పాటు చేసినట్లు కర్నూలు షోరూం మేనేజర్ లిగేష్ తెలిపారు. అన్ని బంగారు అభరాణల పై మేకింగ్ చార్జీల పై డిస్కౌంట్ ఉండడంతో షోరూం లో కష్టమర్లతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి రెగ్యులర్ కష్టమర్లతో డిస్కౌంట్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. అన్ని అభరణాలపై జూన్ 14వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు మేకింగ్ చార్జీలపై 50 శాతం డిస్కౌంట్ ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఈఅవకాశాన్ని కష్టమర్ల సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమాంలో షోరూం మేనేజర్ లిగేష్, రాజశేఖర్ రెడ్డి, కష్టమర్లు డాక్టర్ మహాబూబ్ బాష,రాధ తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ, బోయపాటి కాంబినేషన్

**బాలయ్య జన్మదినం సందర్భంగా స్పెషల్**

జూన్ 16(నిజం చెపుతాం)

ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్స్‌కు ప్రత్యేక అభిమానులుం టారు. అలాంటి వాటిలో ఒకటి బాలకృష్ణ- బోయపాటిల కాంబో. వీళ్లిద్దరి సినిమా వస్తుందంటే మాస్ ప్రేక్షకులకు పండగే. గతంలో వీళ్లిద్దరు కలిసి చేసిన 'సింహ', 'లెజెండ్', 'అఖండ'.. మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు నాలుగోసారి ఈ మాస్ కాంబో రిపీట్ కానుంది.బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో ఆయనకు విషెస్ వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బోయపాటితో సినిమాను అధికారికంగా ప్రకటించారు. 14రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట దీని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి బాలయ్య కూతురు తేజస్విని కూడా నిర్మాతగా వ్యవహరించడం గమనార్హం. 2021లో ప్రేక్షకుల ముందుకొచ్చిన 'అఖండ' బాలయ్య కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌ల జాబితాలో చేరింది. దీనికి సీక్వెల్ ఉంటుందని బోయపాటి గతంలో చెప్పిన విషయం తెలిసిందే. 'అఖండ'నా లేదంటే కొత్త సినిమానా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఇటీవల ఈ సీక్వెల్ గురించి బోయపాటి మాట్లాడుతూ.. ఎన్నికల హడావిడి పూర్తయ్యాక 'అఖండ2' పై అధికారిక ప్రకటన ఉంటుంది. 'అఖండ'లో పసిబిడ్డ.. ప్రకృతి.. పరమాత్మ.. కాన్సెప్ట్‌లనే చూపించాం. దీని సీక్వెల్‌లోనూ సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం ఉంటుంది. దైవత్వం మనందరిలో ఒక భాగం. దాన్ని తెరపై చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు' అని తెలిపారు. ఇప్పుడు ఎన్నికల హడావిడంతా అయిపోయింది కాబట్టి దీని గురించే ప్రకటన చేశారా అని సినీ ప్రియులు భావిస్తున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో ఓ ప్రాజెక్ట్ చేస్తోన్న సంగతి తెలిసిందే. నేడు ఆయన బర్త్‌డే సందర్భంగా గ్లింప్స్‌ను విడుదల చేసి విషెస్ చెప్పింది. అందులో బాలయ్య మాస్ లుక్‌లో ఉన్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.

# కల్కి కల నెరవేరడానికి చాలా సమయమే పట్టింది

## ట్రైలర్‌కు ఆదరణతో డైరెక్టర్ ఆశ్విన్ ఆనందం

హైదరాబాద్,జూన్16 నిజం చెపుతాం)

కల నెరవేరడానికి చాలా సమయం పట్టిందన్నారు దర్శకుడు నాగ్ అశ్విన్ .ఆయన దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ'. జూన్ 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ విశేషమైన ప్రేక్షకాదరణ దక్కించుకొని లక్షల వ్యూస్‌తో ట్రెండింగ్‌లో ఉంది. దీనిపై దర్శకుడు మాట్లాడుతూ.. ఎమోషనల్‌గా ఉందన్నారు. 'ఈ ట్రైలర్ రిలీజ్ అయిన సందర్భంగా నా మనసు భావోద్వేగానికి గురవుతుంది. పురాణాలు, సైన్స్ రెండింటిపై నాకు ఆసక్తి ఎక్కువ. ఈ రెండింటిని కలిపి సినిమా తీయాలని ఎన్నో ఏళ్ల క్రితం అనుకున్నాను. మా ఆర్టిస్టులందరి సాయంతో మైథాలజీకి సైన్స్‌ను జోడించి 'కల్కి 2898 ఏడీ' తెరకెక్కించాను. టీమ్ అద్భుతమైన ప్రతిభ, అంకిత భావం వల్లే ఇది సాధ్యమైంది.



నా కలని సాకారం చేసుకోవడానికి చాలా సమయం పట్టింది. చిత్రబృందమంతా ఎంతో కష్టపడి పని చేసింది. తెలుగు ప్రేక్షకులతో పాటు. దేశంలోని వారంతా దీన్ని చూసి గర్వపడతారు' అని నాగ్ అశ్విన్ తెలిపారు. తాజాగా విడుదలైన 'కల్కి' ట్రైలర్ రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంది. హిందీ భాషలో 24 గంటల్లోనే 14 మిలియన్ల వ్యూస్‌ను సాధించింది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్‌గా మారింది. త్వరలోనే ట్రైలర్2ను విడుదల చేయనున్నారని జోరుగా ప్రచారమవుతోంది. సినిమాలోని కీలక సన్నివేశాలతో రెండు ట్రైలర్లు కట్ చేశారని.. త్వరలోనే రెండో దాన్ని రిలీజ్ చేయనున్నారని వార్తలు వస్తున్నాయి. అలాగే మరో వారంలో ఫస్ట్ సింగిల్ కూడా రానున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్ర నటీనటులు భాగం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్‌కు జోడిగా దీపికా పదుకొణె నటిస్తుండగా.. దిశా పటానీ, అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## సాయి ప్రియ నగర్ సీతారాముల ఆలయం శివాలయం లో స్వామివారిని దర్శించుకున్న ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 16,( నిజం న్యూస్) మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పర్వతాపూర్ గ్రామం సాయి ప్రియా కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల ఆలయం, శివాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి కాలనీవాసులతో కలిసి సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఆలయానికి సొంత నిధులతో స్లాబ్ నిర్మాణం చేస్తానని కాలనీవాసులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు బండారు పవన్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులుగా పిల్లి నాగరాజు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16 ( నిజం న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పార్లమెంట్ ఎన్నికల తర్వాత అన్ని డివిజన్ అధ్యక్షుల వివిధ పదవులను రద్దు చేసిన విషయం తెలిసినదే, పార్టీని దృష్టిలో పెట్టుకొని పార్టీ ఇప్పుడున్న పరిస్థితుల దృష్టిలో పార్టీ కోసమే పని చేసే పార్టీ పటిష్టతను కాపాడి ప్రతి ఒక కార్యకర్త ను పార్టీ క్యాడర్ను పెంచే నాయకుల కోసం అన్వేషిస్తున్న సమయంలో వ్యాపారవేత్త కెసిఆర్ అభిమాని బండారి లక్ష్మారెడ్డి శిష్యుడు నిత్యం ప్రజలలో ఉండే నాయకుడు పిల్లి నాగరాజుకు ఉప్పల్ డివిజన్ అధ్యక్ష పదవి కి అర్హుడు అని టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకుల సైతం అతనికి అవకాశం ఉందని చెబుతున్నారు,

## నూతన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బి. సత్యప్రసాద్



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 16(నిజం చెపుతాం):జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ గా ఆదివారం రోజున శ్రీ బి.సత్యప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో షేక్ యాస్మిన్ బాషా ను బదిలీ చేస్తూ, ఆమె స్థానంలో బి. సత్య ప్రసాద్ ను ప్రభుత్వం నియమించింది. ఆదివారం రోజున ఐడిఓసి లో బదిలీ పై వెళ్తున్న షేక్ యాస్మిన్ బాషా నుండి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కొత్త కలెక్టర్ కు పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి.రాంబాబు, రెవిన్యూ డివిజనల్ అధికారులు పి. మధుసూదన్, ఆనంద్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమం



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 16(నిజం చెపుతాం):డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా పట్టణంలోని చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ, నూతన గాంధీ విగ్రహావిష్కరణ, అవయవదానంపై అవగాహన, పేద పిల్లలకు పుస్తకాలు, పెన్నులు మరియు ట్రాఫిక్ పోలీస్ లకు మాస్క్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి నిత్యపూజకు సంబంధించిన పూజ సామాగ్రి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ విశిష్ట అతిధులు రీజినల్ చైర్మన్ మహాజన్ జితేందర్ మరియు ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ బాల సంతోష్,ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఎలిమిళ్ళ మనోజ్,జోనల్ చైర్మన్ కొత్త సునీల్, వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షుడు నేతి శ్రీకాంత్,సెక్రటరీ రేగొండ మహేష్, ట్రెజరర్ ఎల్లంకి శివ,వాసవి సీనియర్ సిటిజన్ సభ్యులు మరియు వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు వైశ్య సంఘం అధ్యక్షుడు మోటూరి రాజు మరియు జి సాయి కృష్ణ వాసవి క్లబ్ ప్రతినిధులు రేగొండ శిరీష్ లింగ రామ్మోహన్ మంచాల రాజలింగం వాసవి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్య తీరేది ఎప్పుడో...

**- కాలువ లోకి వదులుతున్న గృహా ల నుండి వచ్చే వ్యర్థ నీరు**

**- పొలాలలోకి వెళ్లి పంట చెడిపోతుందని రైతుల అవేదన**

**- డ్రైనెజి నిర్మించాలని కాలని వాసుల వేడుకొలు**




గొల్లపెల్లి జూన్ 16 (నిజం చెపుతాం)జగిత్యాల - దర్మారం ప్రదాన రహదారిపై డ్రైనేజి లేక గొల్లపెల్లి మండల కేంద్రం లొని నల్లగుట్ట కాలని వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇళ్ల నుండి వచ్చె వ్యర్థనీరు కాలువలొకి వదలుతున్నారు.ఆ యొక్క మురికి నీరు కాలువలొ నిలువ ఉండటం వల్ల దొమలు,ఈగలు తయారయి అనారొగ్యాల బారిన పడుతున్నామని కాలనీ వాసులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లొకి వేళితె గొల్లపెల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట కాలనీ వాసులకు డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా గృహాల నుండి వచ్చే వ్యర్థ నీటిని కాలువలోకి వదులుతున్నారు.అర్ అండ్ బి మేన్ రొడ్ పక్కనె ఉన్న గృహలకు డ్రైనెజి నిర్మాణం చేసి ఆ నీటిని కాలువలొకి వదులుతున్నారు కాలువ పైన డ్రేనెజి లేకపోవటంతొ ఆనీరంతా కాలువ లొకి చేరి ఆ నీరు అక్కడే నిలువ ఉండటంతో దోమలు,ఈగలు చేరి కాలనీవాసులు అనారోగ్యాల బారిన పడుతున్నారు.వచ్చెది వర్షాకాలం కాబట్టి కలరా,మలెరియా,డెంగ్యూ లాంటి వ్యాదులు ప్రబలె అవకాశం ఉందని కాలనివాసులు అందోళన చెందుతున్నారు. గతం లొ చాలా సార్లు ప్రజా ప్రతినిదులకు,అదికారులకు డ్రైనెజి సౌకర్యం కల్పించాలని విన్నవించామని స్థానిక కాలని వాసులు అంటున్నారు ఇప్పటికైనా అదికారులు,ఎమ్ ఎల్ ఎ గారు చొరవ తీసుకుని డ్రైనెజి నిర్మాణం చెపించాలని కాలనివాసులు కోరుతున్నారు.

### మురుగు నీరు వల్ల పంటలు చెడిపోతున్నాయి...

కాలువ ద్వారా కింది గ్రామాలకు రైతులకు వ్యవసాయ పంట పోలాలకు సాగు నీరు అందిస్తుండగా పంటలకు కాలువనీరు వదిలినప్పుడు ఆ యొక్క నీరు మురుగు నీటితొ కలిసి పోలాలలొకి మురికినీరు వెళ్ళి పంట పొలాలు చెడిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.

**కొమ్ముల స్వామి రెడ్డి ...**



చాలా సంవత్సరాల నుంచి అధికారులు,ప్రజా ప్రతినిదులు మారుతున్నారు కానీ ఒక్కరైనా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి మురుగు నీరు నుంచి విముక్తి కలిగించటం లేదు మా ఇంటి ముందు కాలువలొ మురుగు నీరు నిల్వ ఉంటుంది, ఆ నీటిలో దోమలు, ఈగలు వంటివి చేరి డెంగ్యూ లాంటి వ్యాదులు వచ్చె అవకాశముంది మురుగు నీరు వాసన తట్టుకోలేక పోతున్నాము. వచ్చెది వర్షాకాలం కాబట్టి మురుగు నీటితో కాలనివాసులు రోగాల బారిన పడే అవకాశం ఉంది కావున ఇప్పటికైన అధికారులు,ప్రజా ప్రతినిదులు స్పందించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను

**నల్ల నరసింహరెడ్డి రైతు..**



కాలువ నీటి ద్వారా మురుగు నీరు పోలాలొకి వచ్చి దుర్వావాసన వస్తుంది వ్యర్థ నీటి వల్ల పంటలు చెడిపోతున్నాయి కాలువ పైన డ్రేనెజి నిర్మాణం చెయ్యటం చేస్తె కాలనీవాసులకు,రైతులకు బాదలు తప్పుతాయి ఇప్పటికైనా అదికారులు కాలువ పై తొందరగా డ్రైనేజి నిర్మాణం జరిగెలా చర్యలు తీసుకొవాలి.

## గ్లామ్ స్టూడియోస్ ఫ్యామిలీ సెలూన్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 16,( నిజం న్యూస్) శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీ ఉప్పల్ లో గ్లామ్ స్టూడియోస్ ఫ్యామిలీ సెలూన్ ప్రారంభోత్సవ కార్యక్రమముకు ముఖ్యఅతిధులుగా ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి , మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ హాజరై ప్రారంభించారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్లామ్ స్టూడియోస్ ఫ్యామిలీ సెలూన్ అధినేత వద్దేపల్లి వీరేందర్ మరెన్నో షాపులు ప్రారంభించాలని నగర ప్రజల మన్ననలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుల ప్రభాకర్ రెడ్డి, ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ డి కొండ శ్రీనివాస్, జెల్లి మోహన్, జగన్ గౌడ్, పిల్లి నాగరాజ్, జగన్ ముదిరాజ్, అకిటి బాల్ రెడ్డి, శేఖర్ మాస, శ్యాం కుమార్, బీఆర్ఎస్ నాయకులు సెలూన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 16(నిజం చెపుతాం):జగిత్యాల జిల్లా కథాలపూర్ మండలంలోని దూలూరు మరియు సిరికొండ సరిహద్దు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ లను పట్టుకున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.కథలాపూర్ వైపు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్ లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## 201వ వారం బాబాసాహేబ్ కు ఘన నివాళి

**- మాల సమర్పించిన ఎర్ర బాలరాజు,**

**- బాబాసాహెబ్ పాదాల చెంత బాలరాజు జన్మదిన వేడుకలు,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16( నిజం న్యూస్) ఉప్పల్ జైభీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణిహారం కార్యక్రమంలో భాగంగా 201వ వారం ఉప్పల్లోని నాలెడ్జి పార్క్ లో గల బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహంనకు జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర బాలరాజు తన జన్మదినాన్ని పురస్కరించుకుని జ్ఞాన పూల మాల వేశారు. ఈ కార్యక్రమానికి బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సత్తయ్య, బౌద్ధ ఉపాసకులు తొకల సంజీవ్ రెడ్డి, జ్ఞాన ప్రచార సభ అధ్యక్షులు నల్ల బాబు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ త్యాగాల ఫలితంగా నేడు అనేక వర్గాలకు చెందిన పజలు స్వేచ్ఛ, సమంత్వం, సంపూర్ణ హక్కులతో జీవించ గల్గుతున్నరని అన్నారు. ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత పాదాల చెంతకు ప్రతి ఆదివారం వచ్చి జ్ఞాన పూల దండ వేస్తు ఆయన ఆశయాల సాధనకు కృషి చేస్తున్న జై భీమ్ అసోసియేషన్ నాయకులను అభినందించారు. బాబాసాహెబ్ పాదాల చెంత ఎర్ర బాలరాజు తన 50 వ పుట్టిన రోజు వేడుక జరుపుకోవడం అభినందనీయం అన్నారు. జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర బాలరాజు మాట్లాడుతూ భవిష్యత్తులో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజు, ఉపాధ్యక్షులు ఏసురి బలపొచయ్య, కోశాధికారి రాపోలు రవి, నాగొలు రమేష్, వెంకటేశ్ మహారాజ్, హెల్త్ ఆఫీసర్ రామయ్య, సాయిప్రసాద్, సలహాదారు జోన్నపల్లీ క్రాంతిరాజు, గాంధీనగర్ అరుంధతి సంఘం నేతలు సుక్క నాగయ్య, బాకారం గాంధీ, మద్దూరి కుమార్, ఆర్టీసీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నగర్ కాలనీ అధ్యక్షుడిగా "నీలారపు ఐలయ్య యాదవ్" విజయం

**- నూతన అధ్యక్షుడిని సన్మానించిన తుంగతుర్తి రవి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16,( నిజం న్యూస్) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరిగాయి.ఈ ఎన్నికలలో కాలనీ అధ్యక్షుడిగా నీలారపు అయిలయ్య యాదవ్ ఘనవిజయం సాధించాడు.ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి గణేష్ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నీలారపు ఐలయ్య యాదవును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తనను గెలిపించిన కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మిగతా కార్యవర్గ సభ్యులను త్వరలోనే ఎన్నుకుంటామని,కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ కాలనీవాసులు,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మీసేవ సర్వీస్ ల సాంకేతిక సమస్యలపై సమీక్ష



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 16 (నిజం చెపుతాం) జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం మీసేవ నిర్వాహకులకు, పల్లె సమగ్ర సేవ నిర్వాహకులకు మీ మీసేవ సర్వీస్ లలో వచ్చే సాంకేతిక సమస్యలపై ఏవో నర్సింగ్ రావ్ సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మీసేవ మేనేజరు ఈ డి ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే నెల నుండి క్యూఆర్ స్కాన్ ద్వారా స్కాన్ చేసే పేమెంట్ చేసే విధంగా సర్వీసులు అప్డేట్ అవుతున్నాయని తెలిపారు. అలాగే మీ సేవ సాంకేతిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు. మీసేవ సర్వీస్లపై అధిక రుసుములు వసూలు చేస్తే ఆ మీ సేవ నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. రానున్న రోజుల్లో గవర్నమెంట్ ఆఫీసులలో పల్లె సమగ్ర సేవలు మళ్లీ అందుబాటులోకి వస్తాయని చెప్పారు. మీ సేవ కేంద్రాల్లో నిర్వాహకులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ధరణి కోఆర్డినేటర్ రాకేష్ మాట్లాడుతూ... భూముల సమస్యలపై ధరణిలో ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలనే విషయాన్ని క్లుప్తంగా వివరించారు. అలాగే దరఖాస్తులను ఇప్పుడు తహసిల్దార్, ఆర్ డి వో అప్రూవ్ చేసిన తర్వాత కలెక్టర్ వద్దకు వస్తాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో నర్సింగ్ రావు, ధరణి కోఆర్డినేటర్ రాకేష్, మీసేవ డి ఎం రామ్మోహన్, మీసేవ నిర్వాహకులు, సమగ్ర సేవా కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## నారాయణ పేట జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 16 (నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ గా సిక్తా పట్నాయక్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సిక్తా పట్నాయక్ నారాయణ పేట జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా ఆదివారం ఇక్కడి జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా ఆమె బాధ్యతలు స్వీకరించారు. నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ను జిల్లా రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ. నర్సింగరావు, డిపిఆర్ఓ ఎం.ఏ.రషీద్, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది, అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. కాగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ శిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని వివిధ విభాగాల కార్యాలయాలను పరిశీలించారు.

# ఫిట్నెస్ లేని స్కూల్, కాలేజీ బస్సులో నడుపుతున్న యజమానియాలపై చర్యలు తీసుకోవాలి

**- టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు**




ఇల్లందు జూన్ 16 (నిజం న్యూస్) కాలం చెల్లిన బస్సులు నడుపుతున్నా ప్రైవేట్ స్కూల్, కాలేజీ యాజమాన్యల పై చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా అధికారుల జాగ్రత్తలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాందావత్ రమేష్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ సీనియర్ నాయకులు మట్టెల రత్నాకర్ టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ అన్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో వారు మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ ప్రైవేట్ పాఠశాల,కాలేజీ యాజమాన్యాలు, బస్సుల ఫిట్నెస్ పై నిర్లక్ష్యంగా వహిస్తున్నారని రాష్ట్ర ఫిట్నెస్ పరీక్షలు జరుగుతున్నప్పటికీ కొన్నిచోట్ల మాత్రం ఆ దిశగా అడుగులు పడటం లేదని గతంలో ఇలాంటి నిర్లక్ష్యల ద్వారానే అనేక ప్రమాదాలకు పిల్లలు గురయ్యారని కాబట్టి ఇప్పటికైనా స్కూల్ యాజమాన్యం బస్సుల విషయంలో నిర్లక్ష్యం వీడి బస్సులను ఫిట్నెస్ పరీక్షలు చేయించాలని టి ఎస్ ఎఫ్ నుండి టిఎన్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు ఇలా ఫిట్నెస్ లేని బస్సులపై విద్యార్థులను స్కూలు, కాలేజీ పంపడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆందోళనకు గురవుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు పరిమితమైన విద్యార్థులనే మాత్రమే ఎక్కించాలని పరిమితి మించి విద్యార్థులను ఎక్కించడం ద్వారా కూడా అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఇలాంటి బస్సులపై అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకొని బస్సులను సీజ్ చేయాలని కోరారు లేని పక్షంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు..

# మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి

- కరెంటుపై సమస్యలపై గ్రామసభలు
- మాజీ విద్యుత్తు మంత్రి జగదీష్ రెడ్డి అసెంబ్లీలో కోరిన మేరకే న్యాయ విచారణ
- విచారణకు హాజరు కాకపోతే న్యాయవ్యవస్థ చూసుకుంటుంది
- కక్ష సాధింపు అంటే అవగాహన రాహిత్యమే
- రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం
- బోనకల్లు మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



బోనకల్ జున్ 16 (నిజం చెపుతాం)మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలోని 200 లక్షలతో రొడ్లు శంకుస్థాపన. తుటికుంట్ల గ్రామ ప్రజలు డప్పు చప్పుళ్ళు, మేళ తాళాల తో ఘనముగా స్వాగతం పలికిన గ్రామస్తులు తూటికుంట్ల లో 1.79 కోట్ల రూపాయల వ్యయం తో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క మల్లు. పెద్దబీరవల్లి లో 81 లక్షల తో నిర్మించనున్న పీ డబ్ల్యూ డి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు... రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా జరుగుతున్న తీరును ప్రత్యేక అధికారిణి, వీరభద్రమ్మ ను కోరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. సాగునీరు, పాఠశాల విద్య సమస్యలు వివరించిన స్థానికులు విద్యుత్ సమస్య వచ్చినప్పుడు అధికారులు అందుబాటులో లేరని రాష్ట్రంలో కొన్నిచోట్ల వింటున్నాం.. వీటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు అన్నారు. ఆదివారం ఆయన బోనకల్లు మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో ఎవరికి, ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ సమస్య ఎదురైనప్పుడు 1912 నెంబర్ కు ఉచితంగా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. కాల్ సెంటర్ కు ఫిర్యాదు అందిన వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఫిర్యాదులు అన్ని ఆన్లైన్లో లో రికార్డు అయి ఉంటాయని వివరించారు. ఎవరికైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు 108 అంబులెన్స్ కు ఏ విధంగా అయితే ఫోన్ చేస్తారో, విద్యుత్ సమస్య వచ్చినప్పుడు 1912 ఫోన్ చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. విద్యుత్ రంగ పరిస్థితిపై మా ప్రభుత్వం ఏర్పడగానే అసెంబ్లీలో వాస్తవ పరిస్థితులను శ్వేత పత్రం ద్వారా చర్చకు పెట్టాం. సభలోని సభ్యులంతా విద్యుత్ అంశంపై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి నష్టం జరిగిందని కొందరు సభ్యులు తెలిపారు. సభలో పాల్గొన్న మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి లేచి విద్యుత్తు కొనుగోలు అంశంపై న్యాయవిచారణ జరపాలని పదే.. పదే కోరారు. వెంటనే సభా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి పారదర్శకత ఉండేందుకు న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాలన్నీ అసెంబ్లీలో రికార్డు అయి ఉన్నాయి, ఎవరైనా వెళ్లి చూసుకోవచ్చు అని తెలిపారు. కక్ష సాధింపు ధోరణితో జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేస్తున్నారని ఎవరైనా మాట్లాడితే వారిది అవగాహన రాహిత్యంగా భావిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. న్యాయవిచారణ జరగాలని నాటి విద్యుత్ శాఖ మంత్రి కోరగా, ఆ పార్టీ నేతలే కక్ష సాధింపు ధోరణి అంటున్నారు.. వారి వారికే కక్ష సాధింపులు ఉన్నాయేమో, ఎవరికి తెలుసని డిప్యూటీ సీఎం అన్నారు. ఇందిరా గాంధీ లాంటి మహానేతలే విచారణ కమిషన్ల ముందు హాజరయ్యారని గుర్తు చేశారు. జ్యూడిషియల్ విచారణకు రామని ఎవరైనా అంటే వారి గురించి న్యాయవ్యవస్థ చూసుకుంటుందని తెలిపారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి అనుభవం కలిగిన వారు అని తెలిపారు. విచారణకు హాజరుకాము, నేను చెప్పిందే వేదం, శాసనం అంటే వారికి న్యాయవ్యవస్థ పై నమ్మకం లేదని భావిస్తున్నట్టు తెలిపారు. విచారణకు ఆదేశించడం వరకే ప్రభుత్వం పని ఆ తర్వాత విచారణకు మాకు ఎలాంటి సంబంధం ఉండదు ఎలా విచారిస్తారు, ఎవరెవరిని పిలుస్తారు మాకు తెలియదని డిప్యూటీ సీఎం అన్నారు. గత 10 సంవత్సరాల పాటు రాష్ట్రంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జమాబంధీ లేదు. కొద్దిమంది పెద్దలకు ప్రయోజనం చేకూర్చేందుకు ధరణి అనే పోర్టల్ ను తీసుకొచ్చారు. పార్ట్ - బి లో పెట్టినవి అపహరించేందుకు వేసులు బాటు కల్పించారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ధరణి సమస్యలపై నిర్ణయం తీసుకుంటామని గతంలోనే చెప్పాం, దానిపై కమిటీ కూడా వేసాం, ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అందరి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత అందరి అభిప్రాయాలను ప్రజల ముందు పెడతామని డిప్యూటీ సీఎం అన్నారు. దీనికి సంబంధించి సంపూర్ణంగా, పారదర్శకంగా ఉండేలా, ప్రజలకు జవాబుదారీగా ఉండేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోని మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు. పీసీసీ నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్. జడ్పిటిసి సుధీర్ బాబు, మోర్బర్ సర్పంచ్ ఇందు, జానకిపురం మజీ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ ఆళ్ల మోహన్ రావు, తోడుకుంట్ల గ్రామ శాఖ లక్ష్మీ నరసయ్య, యూత్ అధ్యక్షులు కన్నీటి సురేష్, చింతకాని అధ్యక్షులు, అంబటి వెంకటేశ్వర్లు. కూరపాటి కిషోర్ కుమార్, సైదా నాయక్, మధుర దీక్షలో సూరాశెట్టి కిషోర్, ఆయా హోదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు

# తుమ్మలపల్లి సావిత్రిని కఠినంగా శిక్షించాలి

**- మతిస్థిమితం లేని తల్లితో సంతకాలు పెట్టించుకుని వారసుల భూమిని కాజేసిన తుమ్మలపల్లి సావిత్రి**

**- సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**



భద్రాచలం జూన్ 16 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మంలో స్థిర నివాసం ఏర్పరచుకున్న తుమ్మలపల్లి సావిత్రి తన తల్లి గారైన గుర్రం చంద్రమ్మ మతిస్థిమితం లేనప్పుడు ఆమె భూమిని తన అన్నగారైన గుర్రం రామకృష్ణ సంబంధం లేకుండా రిజిస్ట్రేషన్ చేయించుకొని బ్లాక్ మెయిల్ చేస్తున్న ధోరణిని సఖీ జాతీయ మహిళా మండలి తీవ్రంగా ఖండిస్తున్నదితుమ్మలపల్లి సావిత్రి తన ధోరణిని మార్చుకొని గుర్రం రామకృష్ణతన ఆస్తిని స్వాధీనం చేయకపోతే 2000( రెండు వేల )మంది వేలమంది ఆదివాసీ మహిళలతో, సఖి జాతీయ మహిళా మండలి సభ్యులతో వారి ఇంటిని ముట్టడిస్తామని నరాల సత్యనారాయణ హెచ్చరించారు.గుర్రం రామకృష్ణ వారి భూమిని గనుక రిజిస్ట్రేషన్ చేయకపోతే ఆదివాసీ మహిళలతో పాటు,సఖి జాతీయ మహిళా మండలి సభ్యులు పెద్ద ఎత్తున ఖమ్మం లో ర్యాలీ నిర్వహించి ధర్నా చేస్తామని .న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ హెచ్చరించారు.

# ఘనంగా శ్రీ శ్రీ వర్ధంతి వేడుకలు



భద్రాచలం జూన్ 16 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంఎన్నో పోరాటాలకు ప్రేరణ శ్రీ శ్రీ కవిత్వం అని ప్రముఖ సంఘ సేవకులు గాదే మాధవరెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ శ్రీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సాహితీ ప్రవంతి భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరంగం శ్రీనివాసరావుశ్రీ శ్రీ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ శ్రీశ్రీ అడుగుజాడల్లో నడిచి ఈ రోజున రెండు తెలుగు రాష్ట్రాల్లో కవులు కళాకారులుగా ఎదిగారని అన్నారు . శ్రీశ్రీని ఆదర్శంగా తీసుకొని ఇంకా రాబోవు తరాల వారు కూడా కవి సమ్మేళనాలు నిర్వహించి రచయితలుగా ఎదగాలని ఆకాంక్షించారు. శ్రీశ్రీ వంటి మహాకవుల జన్మదిన మరియు వర్ధంతిలు నిర్వహించుకోవడం వారికి ఇచ్చేటువంటి ఘనమైన నివాళులు అని అభిప్రాయపడ్డారు. అనంతరం శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా మాజీ ఉపాధ్యాయులు రాల బండి బాలాజీ రావు ని సాహితీ ప్రవంతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి భద్రాచలం అధ్యక్షులు తాతోలు దుర్గాచారి కార్యదర్శి నాగలక్ష్మి రాళ్ల బండి బాలాజీ రాజు సోంపాక సీత. మరియు అధిక సంఖ్యలో సింగర్ లు కవులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ ఫాదర్స్ డే దినోత్సవం

- నా తండ్రిని మరవ లేక పోతున్నాను తాను చేసిన సేవ
- మీరు ఇచ్చిన స్ఫూర్తి
- మీరు నేర్పిన విలువలు
- ఇవి నన్ను ఈ రోజు నడిపిస్తున్నాయి
- తండ్రి అడుగులో నడుస్తున్న ఆర్మీ రవి బానోత్



( నిజం చెపుతాం ) జూన్ 16 పాలేరు,, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుద్ద వాగు తండా గ్రామ పంచాయతీ కి చెందిన బానోత్ ఆర్మీ రవి తన తల్లితో మాట్లాడుతూ.. తొలి హీరో నాన్నే.ప్రతి కొడుకు కూతురికి తొలి హీరో నాన్న. నాన్నఅనే పదం ఒక్కసారి దూరం అయితే గుండెలు పగిలేలా ఏడ్చినా తిరిగి రాదు.ఆ బాధ నాన్న లేనివారికి మాత్రమే తెలుస్తుంది అని మన కుటుంబంలో మరియు సమాజంలో చాలా ముఖ్యమైన వ్యక్తి ఎవరంటే మా నాన్న నాకు గుర్తుకొస్తాడు ఆయన గురించి నా కుటుంబంలో తండ్రి గురించి అభినందించడానికి ఈరోజు రుపుకుంటున్నాను, నాలాగే ప్రతి ఒక్కరూ మన దేశంలో పిల్లలు ఈరోజు కోసం ఎదురుచూస్తున్నారు మరియు వారి హవ భావాలతో వారి నాన్నలను ప్రత్యేకంగా భావిస్తారు తండ్రి ఒక రోల్ మోడల్ గైడ్ సూపర్ హీరో స్నేహితుడు మరియు రక్షకుడు అతను తన పిల్లలకు అన్ని క్షణాల్లో అండగా ఉంటాడు మనకు సరైన జీవితాన్ని విలువను నేర్పి మనం పడిపోయినప్పుడు ఎత్తుకొని మళ్లీ పోరాడే శక్తిని ఇచ్చే వారు అందుకే ఒక తండ్రి త్యాగానికి గుర్తించడానికి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఫాదర్స్ డే జరుపుకుంటాం ఆ బాధ నాన్న లేని వారికి మాత్రమే తెలుస్తుంది బాధపడుతూ మాట్లాడారు

# మొదటి రోజే మానవత్వాన్ని చాటుకున్న భద్రాద్రి కలెక్టర్



భద్రాచలం జూన్ 16 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక క్రాస్ రోడ్డు వద్ద ఆటో,ద్విచక్ర వాహనం ఢీకొని బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరికీ, ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అటుగా వెళుతున్న నూతన కలెక్టర్ తన వాహనాన్ని ఆపి క్షతగాత్రులను దగ్గరుండి ఆసుపత్రికి పంపించారు. నూతన కలెక్టర్ గా విధులకు హాజరైన వెంటనే కలెక్టర్ జితేష్.వి పాటిల్ మానవత దృక్పథాన్ని చాటుకున్నారు.

# కాంపాటి రమేష్ చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ తాత మధుసూదన్, సిపిఎం శ్రేణులు



( నిజం చెపుతాం ) జూన్ 16 తిరుమలాయపాలెం,,మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన సిపిఎం కార్యకర్త కాంపాటి రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆదివారం పిండిప్రోలు ఆయన స్వగృహంలో దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ హైదరాబాద్ మాదాపూర్ ఏసిపి పద్మనాభుల శ్రీనివాస్ రామ్ రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు సిపిఎం మండల కమిటీ సభ్యులు పద్మనాభుల సుధాకర్ కాంపాటి బాబురావు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్ తాతా రవీందర్ చామకూరి కిరణ్ సీనియర్ జర్నలిస్ట్ పప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రాంత ప్రజల సహకారం మరువలేనిది ఐటిడిఎపిఓ ప్రతీక్ జైన్

**- కలెక్టర్ గా బదిలీపై వెళుతున్న పిఓ ప్రతిక్ జైన్ కి ఘన వీడ్కోలు**



భద్రాచలం జూన్ 16 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీడీఏ యూనిట్ అధికారులు మరియు సిబ్బంది ఆదివాసి యూనియన్ నాయకుల సహకారంతో మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజనులకు నా చేతనైనంత వరకు సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధి కొరకు కృషి చేశానని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు వికారాబాద్ జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళుతున్న ప్రతీక్ జైన్ అన్నారుశనివారం రాత్రి ఐటిడిఏ కార్యాలయంలోని తన ఛాంబర్ లో వికారాబాద్ జిల్లా కలెక్టర్గా బదిలీ ఉత్తర్వులు రాగానే యూనిట్ అధికారులు సిబ్బందితో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి 11 నెలలు గిరిజనుల కోసం సేవ చేసే భాగ్యం తనకు కలిగిందని, నా శక్తి మేర గిరిజన సంక్షేమం కొరకు ముఖ్యంగా విద్యా ,వైద్యం గిరిజన కుటుంబాలకు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం ,అటవీక హక్కు పట్టాలు, ట్రైకర్ రుణాలు, గిరిజన రైతులకు కరెంటు మోటారు సౌకర్యం కల్పించడం, అర్హులైన ప్రతి గిరిజనులకు ఐటిడిఏ ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పై చదువులు చదవడానికి విద్యార్థుల కొరకు ఆర్థిక సహాయం అందించడానికి విశేషంగా కృషి చేశానని, అలాగే గోదావరి వరదల సమయంలో వరద తాకిడికి గురి అయ్యే ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు మరియు నా హయాంలోనే ఎప్పటి నుంచో పెండింగ్లో ఉన్న పాలకవర్గ సమావేశము, ఎమ్మెల్యే ఎన్నికలు, ఎంపీ ఎన్నికలు చాలా పగడ్బందీగా నిర్వహించానని, ముఖ్యంగా గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశానని అన్నారు. జిల్లా కలెక్టర్ గా వెళ్లిన గిరిజనుల సంక్షేమానికి ఏ మాత్రం లోటు రానివ్వనని అన్నారు. ఈ 11 నెలల కాలం ఇంత సులభంగా గడిచిపోతుందని నేను అనుకోవడం లేదని గిరిజన సంక్షేమం కొరకు చేయవలసిన పనులు ఇంకా మిగిలి ఉన్నవని తప్పనిసరిగా ఏదో ఒక రోజు వస్తానని అన్నారు. నా యొక్క విధులు సక్రమంగానిర్వహించడానికి నాకు సహకరించిన యూనిటీ అధికారులకు సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారుఅనంతరం ఐటిడిఏ యూనిట్ అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్గా బదిలీపై వెళుతున్న ప్రతిక్ జైన్ ను చిరు సత్కారం చేసి అభినందనలు తెలిపారుఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్.ఓ సురేష్ బాబు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏడీఎం హెచ్ ఓ భాస్కర్, ఆర్ సి ఓ గురుకులం వెంకటేశ్వరరాజు, ఏ సి ఎం ఓ రమణయ్య,ఏటిడిఓ నరసింహారావు, జేడీఎం హరికృష్ణ మేనేజర్ ఆదినారాయణ ఐటిడిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్యాగాలకు ప్రతీక బక్రీద్

**- ఐటీడీఏ ఇన్చార్జి పిఓ జితేష్ వి పాటిల్**



భద్రాచలం జూన్ 16 ( నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు ఇన్చార్జి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి జితేష్ వి పాటిల్ తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గ్రామాల లోనీ ఆదివాసి గిరిజనులకు, ముస్లిం ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న ముస్లిం ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. రంజాన్ తర్వాత వచ్చే రెండో అతిపెద్ద పండుగ అని చెప్పారు. త్యాగాలకు ప్రతీ కగా చెప్పే బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# పెండింగ్ లో ఉన్న తుని కాకు బోనస్ చెల్లించాలి, పోడు పట్టా రాని భూములకు పోడుపట్టాలు అందించాలి




**- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ డా మీడియం బాబురావు డిమాండ్**

భద్రాచలం జూన్ 16 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో జరిగిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం సోయం జోగారావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ డాక్టర్ మీడియం బాబు రావు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న తునక బోనస్, మరియు పోటు భూములు పట్టాలు రానివారికి త్వరగా మంజూరు చేయాలని అన్నారు, ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో ఏళ్ల నుంచి వతునికాకు బోనస్ కొంత తమందికి మాత్రమే పరిమితం అయిందని గుర్తు చేశారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొన్ని గ్రామాలలో పోడుభూములు సర్వే చేసి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు,ఏజెన్సీలో విద్యా వైద్యం మెరుగైన సదుపాయం కల్పించాలని అన్ని గ్రామాల్లోవిద్య నూతన భవనాలు పెండింగ్ లో ఉన్నాయని త్వరగా పనులు ప్రారంభించి విద్యా సంవత్సరంలో ఆటంకాలు జరగకుండా ఉండాలని అన్నారు, గ్రామాల్లో వైద్య బృందాలు పర్యటించి ముందస్తుగా మెడికల్ క్యాంపులు నిర్వహించి అన్ని గ్రామాల రక్తపరీక్ష నమూనాలు సేకరించి మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేశారు, ఈ సమావేశంలో నూతన జిల్లా కార్యదర్శిగా కారం పుల్లయ్య నీ జిల్లా అధ్యక్షులు గా గౌరీ నాగేశ్వరరావు ను, జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, రాష్ట్ర కమిటీ సభ్యులు సున్నం గంగా, మరో రాష్ట్ర కమిటీ సభ్యులు మడివి రమేష్, జిల్లా కోశాధికారి సోయం జోగారావు, సహాయ కార్యదర్శి కుంజా శ్రీను, ఉపాధ్యక్షులు ఉపాయం నరసింహారావు, మడకం గోవింద్, కారం నరేష్, మడకం సతీష్, పెనుబలి నానారావు, పూనెం నరసింహారావు, ఇంకా తదితరులు పాల్గొన్నారు,

## నూతన లక్ష్మి గణపతి బెకరీ షాప్ ని ప్రారంభించిన బిజేపి నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 16(నిజం న్యూస్ ) ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి చెందిన మాద రాజు, వాంకుడోత్ ప్రవీణ్ గార్లు నర్సంపేట పట్టణం బస్ స్టాండ్ పక్కన ఏర్పాటు చేసిన నూతన లక్ష్మి గణపతి బేకరి షాప్ ని ప్రారంభించి,శుభాకాంక్షలు తెలియజేసిన లివరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాంఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ...ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు శీలం రాంబాబు , నర్సంపేట పట్టణ కౌన్సిలర్స్ జుర్రు రాజు యాదవ్ , లునావత్ కవిత – వీరన్న, బోడా గొల్య నాయక్ ,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు రాజు , సందీప్ , ఇంచార్జ్ రాధ కృష్ణా , సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, ఖానాపురం మండల నాయకులు రాధరపు అశోక్ గారు,వివిధ మోర్చల నాయకులు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణిలో ఈపీ ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్ పరీక్షలు



రామగుండం జూన్ 16, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధిసింగరేణిలో అంతర్గత ఈపి ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, నిర్వహించడం జరుగుతుందని సింగరేణి ఆర్జీ -వన్ జిఎం, చింతల శ్రీనివాస్ అన్నారు. ఆర్జీ-1 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగులు 330 మంది, ఈపి ఆపరేటర్ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోగా.. ఇటీవల వారికి హాల్ టికెట్ జారీ చేయడం జరిగిందని, అభ్యర్థులకు ఈనెల 18 నుంచి 20 వరకు మూడు రోజులపాటు ఆర్జీ -వన్ ఏరియా జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ప్రాక్టికల్ పరీక్షలు అత్యంత పారదర్శకంగాను, ఎటువంటి అవక తవకలకు ఆస్కారం లేకుండా.. పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. పీజీ కళాశాల కొత్తగూడెం నందు వ్రాత తపరీక్ష నిర్వహించడం జరుగుతుందని, అలాగే జవహర్ లాల్ నెహ్రూ క్రీడా ప్రాంగణ%శీ% నందు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## సాయికుమార్ చదువు బాధ్యత నాదే..

**– చక్కృతండా మాజీ సర్పంచ్ మంగా బాలాజీనాయక్**





మహబూబాబాద్ బ్యూరో జూన్ 16 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని చక్కృతండా గ్రామానికి చెందిన అజ్మీర మల్లానాయక్? కుమారుడు సాయికుమార్? చదువు బాధ్యత నాదేనని ఆ గ్రామ మాజీ సర్పంచ్? బానోతు మంగా బాలాజీనాయక్? అన్నారు. రెండ్రోజుల క్రితం మల్లనాయక్? మృతిచెందగా అతడి కటుంబాన్ని ఆదివారం మాజీ సర్పంచ్? పరామర్శించారు. శోకసంద్రంలో మునిగి ఉన్న కుటుంబానికి ధైర్యాన్నిచ్చారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నది. మల్లనాయక్? కు వృద్ధురాలైన తల్లి, భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో పిల్లల చదువులు, కుటుంబ పోషణ భారంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో బాలాజీనాయక్? నేనున్నానంటూ ముందుకొచ్చి మల్లనాయక్? కుమారుడు సాయికుమార్? చదువుకు అయ్యే స్కూల్? ఫీజును రెండేళ్ల వరకు భరిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాయికుమార్? 4వ తరగతి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నాడు.

## షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**– ఎమ్మెల్యే మురళి నాయక్**



నిజం బ్యూరో, మహబూబాబాద్, జూన్ 16.మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ .లబ్ధిదారులకు అందజేశారు.గత ప్రభుత్వంలో లాగా బిఆర్ఎస్ పార్టీలో ఉన్న వారికే ఏ పథకాన్ని అయినా ఇచ్చేవారని వేరే ఏ పార్టీ వారైనా సరే ఆ యొక్క పథకాలాన్ని ఆపివేసేవారని మండిపడ్డారు. కానీ ఇప్పుడున్నటువంటి యొక్క ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పనిచేస్తుందని కచ్చితంగా లబ్ధిదారులకు చేరే విధంగా అహంకృషిలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కౌన్సిలర్లు యువజన నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా, మురళి నాయక్. వారితోపాటు గోర్ సేన నాయకులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 16 ( నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మార్వాడి బజార్ రిలయన్స్ మార్టు పక్కన నూతనంగా ప్రారంభిస్తున్నటువంటి విజయ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్.ప్రారంభోత్సవం అనంతరం వివిధ వార్డులు తిరుగుతూ టేస్ట్ ల్యాబ్లను మరియు వివిధ వైద్య పరికరాలను సందర్శించారు. ఈ యొక్క మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యొక్కమెరుగైన వైద్య సేవలను అందరూ వినియోగించుకోవాలన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో గోర్ సేన నాయకులు కున్సోత్ హటియా నాయక్. రాజ్ కుమార్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పట్టణ నాయకులు పలు వార్డు కౌన్సిలర్లు యూత్ నాయకులు మైనార్టీ నాయకులు వివిధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**– లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు – గుగులోతు భీమా నాయక్.**

**– దోషులను వెంటనే శిక్షించి మైనర్ బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి.గుగలోతు రవి నాయక్ తెలంగాణ ఉద్యమకారులు.**

**– బాలిక కుటుంబానికి పరామర్శించిన ఎల్ హెచ్ పి ఎస్ బృందం.**



మహబూబాబాద్, బ్యూరో జూన్ 16 (నిజం న్యూస్)హబూబాబాద్ జిల్లా, మరిపెడ బంగ్లా మండలం, ఎల్లంపేట గ్రామ పరిధిలో లక్ష్మీ తండా కు చెందిన నిరుపేద గిరిజన కుటుంబం హైదరాబాదుకి వలస వచ్చింది. మియాపూర్ పరిధిలో ఏటిగడ్డ తండా దగ్గర నివాసం ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బానోత్ నరేష్ కుమార్తె బి. వసంత (12) సంవత్సరాలు తేదీ07.06.2024న ఉదయం చాక్లెట్ కోసమని కిరాణం దుకాణం కి వెళ్ళింది. అప్పటి నుంచి ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల హైదరాబాదులో వెతికారు ఎక్కడ కనిపించలేదు చివరికి 14.6.2024 శుక్రవారం ఉదయం 9:30 కి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి చెత్తకుప్పలు పాపను అత్యాచారం చేసి హత్య చేసి తగలబెట్టిన దృశ్యం కొంతమంది చూసి సమాచారమిచ్చారు. అప్పటికి పాప బతికి ఉందని ఉత్సాహముతో అక్కడికి వెళ్లిన తల్లిదండ్రులు శవమయి కనిపించడంతో అరణ్య రోధనాతో ఏడుపులు మొదలుపెట్టడంతో చుట్టుపక్కల వాళ్ళు గుమ్మిగూడారు. పాప మిగతా జీవితం పడి ఉండడంతో అయ్యో పాపం అని హితో బోధించారు. సరైన టైంలో పోలీసులు ప్రయత్నం చేసి ఉంటే తమ పాప బ్రతికి ఉండేదని వాళ్లు అన్నారు అక్కడ సీసీ కెమెరా లేవని నిర్లక్ష్యంతో సమాధానం చెప్పి వదిలించుకున్నారు. చివరికి తల్లిదండ్రులు మూఢనమ్మకంతో మంత్రాల దగ్గర సాములతో వెళ్లి తమ బాధను వెళ్ళబోసుకున్నారు. వారు మీ పాప బతికే ఉందని ఇతబోదన చేశారు తప్ప చివరికి పాప మిగలలేదు తక్షణమే వసంత కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొని దుండగులను తక్షణమే పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని దానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వారి ఇంటికి వెళ్లి ఎల్ హెచ్ పి ఎస్ బృందం పరామర్శించడం జరిగింది.పరామర్శించిన ఎల్ హెచ్ పి ఎస్ పార్లమెంట్ ఇన్చార్జి రాందాస్ నాయక్, సేవాలాల్ సేన నాయకులు సురేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మంగిలాల్ నాయక్,శివ వర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## సాయికుమార్ చదువు బాధ్యత నాదే

**- మాజీ సర్పంచ్ మంగా బాలాజీనాయక్**





గూడూరు ప్రతినిధి జూన్ 16 (నిజం చెబుతాం)గూడూరు మండలంలోని చక్కృతండా గ్రామానికి చెందిన అజ్మీర మల్లానాయక్ కుమారుడు సాయికుమార్ చదువు బాధ్యత నాదేనని ఆ గ్రామ మాజీ సర్పంచ్ బానోతు మంగా బాలాజీనాయక్ అన్నారు. రెండ్రోజుల క్రితం మల్లనాయక్ మృతిచెందగా అతడి కటుంబాన్ని ఆదివారం మాజీ సర్పంచ్ పరామర్శించారు. శోకసంద్రంలో మునిగి ఉన్న కుటుంబానికి ధైర్యాన్నిచ్చారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నది. మల్లనాయక్ కు వృద్ధురాలైన తల్లి, భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో పిల్లల చదువులు, కుటుంబ పోషణ భారంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో బాలాజీనాయక్ నేనున్నానంటూ ముందుకొచ్చి మల్లనాయక్ కుమారుడు సాయికుమార్ చదువుకు అయ్యే స్కూల్ ఫీజును రెండేళ్ల వరకు భరిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాయికుమార్ 4వ తరగతి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నాడు.

## రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



రామగుండం జూన్ 16, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి జూన్ 24 న. కలెక్టరేట్ ముందు జరిగే ఐ ఎఫ్ టీ యు ధర్నాను జయప్రదం చేయండి. ఐ కృష్ణ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కార్మిక వర్గాన్ని విస్మరించిందని దీనితో ఆ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని ,కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారని ,ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ అన్నారు.గోదావరిఖని గాంధీ నగర్ లోని ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ఐ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షలకు పైగా కాంట్రాక్టు వర్కర్స్,సింగరేణి, కేజీబీవి,గ్రామ పంచాయితీ,మున్సిపాలిటీ తదితర రంగాలలో ఉన్నారని వారిని పర్మినెంట్ చేయాలని అన్నారు.73 రంగాల కార్మికుల కనీస వేతనాల జీ వో ల షెడ్యూల్ ను ప్రభుత్వం ప్రకటించింది.దీనిలో ఇప్పటికే అమలవుతున్న వేతనాల కంటే తక్కువ ఉన్నాయని ,పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు ఉండేవిధంగా జీ వో లను గెజిట్ నోటిఫికేషన్ చేసి అమలు చేయాలని అన్నారు. బి జె పి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇతర రాష్ట్రాలలో వీటిని వ్యతిరేకించాయి.తెలంగాణలో బి ఆర్ ఎస్ వ్యతిరేకించలేదు.కాబట్టి ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి ఉంది.అందుకే నాలుగు లేబర్ కోడ్ లను తెలంగాణలో అమలు చేయవద్దని తెలిపారు.రాష్ట్రంలో మూత పడిన పరిశ్రమలను పున ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై జూన్ 20 నుండి 25 వరకు ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించాలనే పిలుపులో భాగంగా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు జూన్ 24న జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న, జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్,నాయకులు తిప్పని రామ్ కి, ఎం దుర్గయ్య, బి బుచ్చయ్య, డి బుచ్చమ్మ, కే లింగమూర్తి,అయిత శ్రావణ్, శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## ,పారదర్శకంగా మిషన్ భగీరథ సర్వే

చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్ 16(నిజం న్యూస్ )రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి ఇంటికి మిషన్ భగీరథ సర్వే అత్యంత పారదర్శకంగా చేపట్టాలని డిఎల్పిఓ వేదవతి సూచించారు మండల పరిధిలోని చెన్నారావుపేట్ గ్రామం లో మిషన్ భగీరథ కు సంబదించి ఇంటిటా నల్లా కలక్షన్ సర్వే పది రోజుల్లో పూర్తి కావాలి అని,పంచాయతీ కార్యదర్శి కి సూచించారు ఈ కార్యక్రమం లో ఎ%శీ%పిఓ శ్రీధర్ రాజు కార్యదర్శి వికాస్ ఫీల్ అసిస్టెంట్, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లానాయక్ కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సాయం



మహబూబాబాద్ బ్యూరో జూన్ 16 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని చక్కృతండా గ్రామానికి చెందిన అజ్మీర మల్లానాయక్? రెండ్రోజుల క్రితం మృతిచెందగా ఆయన కుటుంబాన్ని చక్కృతండా మాజీ సర్పంచ్? బానోతు మంగా బాలాజీనాయక్? ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లన్న కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం.. అరక్వింటా బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా బాలాజీనాయక్? మాట్లాడుతూ.. అందరితో కలుపుగోలుగా ఉండే మల్లన్న మృతిచెందడం కుటుంబానికి తీరని లోటని అన్నారు. తన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాగా మల్లన్నకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉండగా.. కుమారుడు సాయికుమార్? చదువుకు అవసరమయ్యే స్కూల్? ఫీజును రెండు సంవత్సరాలకు వరకు తానే భరిస్తానని బాలాజీనాయక్? హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్? బానోతు లింబానాయక్?, మాజీ వార్డు సభ్యుడు నరేశ్?, బీఆర్?ఎస్? నాయకులు బానోతు భగ్నా, బానోతు శ్రీనివాస్?, లకావతు శ్రీహరి, లకావతు సేవ, చంద్రు, గ్రామస్తులు సురేశ్?, బాలకిషన్?, ఉమ, ధర్మ, బాసు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన దివాకర టి.ఎస్

**- ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేస్తా.**





ఏటూరునాగారం(ములుగు)జూన్16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తెలిపారు. ఆదివారం కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కు జిల్లా అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో దివాకర్ టిఎస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి , ఆర్డీవో సత్యపాల్ రెడ్డి కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ..జిల్లాలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులైన లబ్ధి దారునికి అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. త్వరలో శాఖలు వారిగా సమీక్ష నిర్వహిస్తానని , జిల్లా అధికారుల సమన్వయంతో ములుగు జిల్లాలో అభివృద్ధి లో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా లోని అధికారులు నిత్యం ప్రజలకు అందుబాట్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరి%శీ%చాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కృషి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి అల్లం రాజకుమార్, డిపిఆర్ఓ ఎండి రఫీక్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మల్లానాయక్ కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సాయం

**– చక్కృతండా మాజీ సర్పంచ్ మంగ బాలాజీ నాయక్**



గూడూరు ప్రతినిధి జూన్ 16 నిజం చెబుతాం )గూడూరు మండలంలోని చక్కృతండా గ్రామానికి చెందిన అజ్మీర మల్లానాయక్ రెండ్రోజుల క్రితం మృతిచెందగా ఆయన కుటుంబాన్ని చక్కృతండా మాజీ సర్పంచ్ బానోతు మంగా బాలాజీనాయక్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లన్న కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం.. అరక్వింటా బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా బాలాజీనాయక్ మాట్లాడుతూ.. అందరితో కలుపుగోలుగా ఉండే మల్లన్న మృతిచెందడం కుటుంబానికి తీరని లోటని అన్నారు. తన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కాగా మల్లన్నకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉండగా.. కుమారుడు సాయికుమార్ చదువుకు అవసరమయ్యే స్కూల్ ఫీజును రెండు సంవత్సరాలకు వరకు తానే భరిస్తానని బాలాజీనాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బానోతు లింబానాయక్, మాజీ వార్డు సభ్యుడు నరేశ్, బీఆర్ఎస్ నాయకులు బానోతు భగ్నా, బానోతు శ్రీనివాస్, లకావతు శ్రీహరి, లకావతు సేవ, చంద్రు, గ్రామస్తులు సురేశ్, బాలకిషన్, ఉమ, ధర్మ, బాసు, తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల పిఏసిఎస్ లో పాలకవర్గం అండదండలతోనే సీఈఓ అక్రమాల బాగోతమా?

- సీఈఓ చేయూతతోనే పాలకవర్గం విహారయాత్రలు వెళ్లారా?
- జరిగిన అక్రమాలపై విచారణ జరిగినా?



మాడ్గుల జూన్ 17 (నిజం చెపుతాం): మాడ్గుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పిఏసిఎస్)లో పాలకవర్గం అండదండలతోనే సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న ముత్యపు రెడ్డి ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా విధులు నిర్వహించిన్నట్లు మండల ప్రజల కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని మండల రైతన్నలు ఆరోపిస్తున్నారు.గతంలో వడ్ల కొనుగోలులో జరిగిన నిర్లక్ష్య వైఖరి కారణంగానే సీఈఓ ముత్యపు రెడ్డి ని తాత్కాలికంగా తొలగించిన విషయం పాలకవర్గ సభ్యులందరికీ తెలిసినదే అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ముత్యపు రెడ్డిని విధుల నుంచి తాత్కాలికంగా తొలగించిన తర్వాత ఏడు నెలల జీతం డ్రా చేసిందని పాలకవర్గ సభ్యులు చెప్పడం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు పాలకవర్గంపై దుమ్మెత్తి పోస్తున్నారు. పాలకవర్గం సక్రమంగా తమ బాధ్యతలను నిర్వహిస్తే వడ్ల కొనుగోలులో అక్రమాలు జరిగినప్పుడే సీఈఓ ముత్యపు రెడ్డిని పూర్తిగా విధుల నుంచి తొలగించే వారని ఆయన ఇచ్చిన విహారయాత్రల ఆఫర్ మేరకే చైర్మన్ తో సహా సభ్యులందరు ఒకరిద్దరు మినహా పాలకవర్గం నిర్లక్ష్యం వల్ళనే గత కొన్ని సంవత్సరాల నుండి ఇదంతా జరుగుతున్నట్టు మండలంలో పుకార్లు వినిపిస్తున్నాయి.సీఈఓ ముత్యపు రెడ్డి నిజంగానే విధుల నుంచి తొలగిస్తే పాలకవర్గం అనుమతి లేనిదే ఏడు నెలల జీతం కానీ,రైతులు చెల్లించిన సభ్యత్వ రుసుం ఏ విధంగా కాజేశాడని పాలకవర్గంపై మండల ప్రజలు కసురుకుంటున్నారు.ఈ విషయంపై ఇప్పటికైనా పాలకవర్గం సభ్యులు స్పందించి సీఈఓ ముత్యపు రెడ్డిని జిల్లా కోపరేటివ్ సొసైటీ అధికారులను సంప్రదించి ఆయనను శాశ్వతంగా విధుల నుంచి తొలగించే విధంగా కృషి చేయాలని మండల ప్రజలు పాలకవర్గాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# వివేకానంద స్కూల్లో జోరుగా పుస్తకాల దందా

- జీవో నంబర్ 1కి తూట్లు
- పుస్తకాల దందాను అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై దురుసుగా వ్యవహరించిన యాజమాన్యం
- స్కూల్ పై జిల్లా విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్







చేవెళ్ల, జూన్ 16(నిజం న్యూస్) : ప్రస్తుత పోటీ ప్రపంచంలో మెరుగైన విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం ఎంతైనా వెచ్చించి నాణ్యమైన విద్యను అందించేందుకు పోటీ పడుతున్నారు. ఈ పోటీనే చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద ప్రైవేట్ స్కూల్ పాలిట కల్ప తరవుగా మారింది. ఓ వైపు ఫీజులు మోత మోగిస్తుండగా మరో వైపు పుస్తకాల కొనుగోలు పేరుతో అదనపు భారం మోపుతున్నారు. చేవెళ్లలో మండల కేంద్రంలోని వివేకానంద ప్రైవేట్ స్కూల్లో పుస్తకాల దందా కొనసాగుతుండగా దానిని ఆపాలంటూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆ స్కూల్లో పుస్తకాల దందా కొనసాగుతున్న విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ ఆరోపించారు. శనివారం ఎస్ఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో వివేకానంద స్కూల్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకుడు అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. జీవో నంబర్ 1ని తుంగలో తొక్కి వివేకానంద ప్రైవేట్ స్కూల్ పుస్తకాల దందా కొనసాగిస్తుందన్నారు. వివేకానంద స్కూల్ యాజమాన్యం పుస్తకాల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులపై వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలనుబేఖాతరు చేస్తూ విద్యార్థులను నిలువుదోపిడి చేయడానికి వివేకానంద ప్రైవేట్ స్కూల్ పుస్తకాల అమ్మకాలు చేపడుతుందని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వివేకానంద స్కూల్లో పుస్తకాలు అమ్ముతున్న రూముల్ని గుర్తించామని తెలిపారు. పుస్తకాలను అమ్ముతున్న వివేకానంద స్కూల్ పై తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అంతా మా ఇష్టమని రెచ్చిపోతున్న స్కూల్ యాజమాన్యం ఎస్ఎఫ్ఐ నాయకులు పుస్తకాల అమ్మకాలు నిలిపివేయాలంటూ వివేకానంద స్కూల్ ముందు ధర్నా నిర్వహిస్తుంటే స్కూల్ యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తూ అంతా మా ఇష్టం ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకొండని, ఇక్కడి నుంచి పోమని అనడం వారి ఇష్టారాజ్యంగా మారింది. ఎవరికీ ఫిర్యాదు చేసుకుంటావో, చేసుకపో స్కూల్లో మాత్రం బుక్స్ అమ్మడం ఖాయమని ఖరకండిగా స్కూల్ యాజమాన్యం చెప్పడం ఆశ్యర్యానికి గురి చేస్తుందని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. స్కూల్ యాజమాన్యం మాటలు చూస్తుంటే విద్యాశాఖ అధికారులు వారి గుప్పిట్లో ఉన్నారనేలా అనిపిస్తుందన్నారు. ఈ విషయమై ఎస్ఎఫ్ఐ నాయకుడు అరుణ్ కుమార్ చేవెళ్ల ఎంఈఓ అక్బర్ కు ఫోన్ చేసి చరవాణిలో సమాచారం ఇవ్వగా తాను మూడు గంటలకు వస్తానని, పాఠశాల యాజమాన్యం ఎస్ఎఫ్ఐ నాయకులు మనం(ఎంఈఓ) మాట్లాడదామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిని బట్టి ఎంఈఓ అక్బర్ ప్రైవేట్ పాఠశాలలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి, ఆ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్నారని తేటతెల్లమవుతుందని అన్నారు.



## ఎంఈఓ అక్బర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి..

వివేకానంద స్కూల్ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లుగా ఉంటున్న ఎంఈఓ అక్బర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతున్న వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఛలో చేవెళ్ల ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అ'పూర్వ' సమ్మేళనం



చేవెళ్ల, జూన్16 (నిజం న్యూస్) : బాల్యం మరువలేని జ్ఞాపకం. వృత్తి, ఉద్యోగ, వ్యాపార రీత్యా ఏ స్థాయిలో ఉన్న చిన్ననాటి మిత్రులు కనిపిస్తే తెలియకుండానే చిన్నపిల్లలం అయిపోతాం. బడిలో చేసిన చిలిపి చేష్టలు, అల్లరి పనులు తలుచుకుంటూ ఆనందంలో మునిగి తేలుతాం. ఆదివారం షాబాద్ మండలం హైతాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు హైతాబాద్ లోని జీవీఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో అలాంటి జ్ఞాపకాలే కనిపించాయి. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒక వేదిక వద్ద కలుసుకోవడంతో పండగ వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖులు చిన్ననాటి స్నేహితులను కలిసి బాల్యస్మృతులు గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా అలనాటి గురువులను సన్మానించారు. ఆత్మీయ ఆలింగనాలు, పలకరింపులు, ఆటపాటలతో అలరించారు. అపురూప క్షణాలను తమ తమ చరవాణుల్లో బంధించారు. అనంతరం ఆత్మీయ విందు ఆరగించారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ ఆత్మీయ సమ్మేళనం సందడిగా సాగింది. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, ప్రసన్నలక్ష్మి, అనురాధ, సుధారాణి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్ మ్యాన్డ్ కార్మికుల సమస్యలపై మంత్రి మల్లు భట్టి విక్రమార్క వినతి పత్రం



బోనకల్ జూన్ 16 : (నిజం చెపుతా%శీ%) మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలోని ఉప ముఖ్యమంత్రివర్యులు పర్యటనలో భాగంగా విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు అన్ మ్యాండ్ కార్మికులు వారు వివరించారు ఎన్పీడీసీఎల్ కంపెనీలో 2013 అనగా 10 సంవత్సరాలుగా 1600 మంది అన్ మ్యాన్డ్ కార్మికులు పనిచేయుచున్నారు ఇందులో విద్యుత్ ప్రమాదంలో 60 మంది అన్ మ్యాన్డ్ కార్మికులు చనిపోవడం జరిగింది మాకు ఎటువంటి న్యాయం జరగలేదు మేము విద్యుత్ శాఖలో అతి తక్కువ వేతనంతో నిత్యం అనునిత్యం ప్రమాదపు అంచుల్లో పనిచేయుచున్నాము మాలో ఎంతోమంది విద్యుత్ సంస్థ విధులు నిర్వహిస్తూ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారు కొందరైతే అంగవైకల్యం చెంది దిక్కులేని దీన పరిస్థితిలో ఉన్నారు చాలీచాలని వేతనాలతో మా కుటుంబాన్ని పోషించుకుంటూ డిపార్ట్మెంట్ ఇచ్చే 13,734 రూపాయలల్లో కాంట్రాక్ట్ కమిషన్ ఈపీఎఫ్ ఈఎస్ఐ కటింగ్లు పోగా మిగిలిన వేతనంతో ఒక పూట తిని మరొక పూట పస్తులు ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాము మమ్మల్ని విద్యుత్ సంస్థ పర్మినెంట్ ఉద్యోగులకు గుర్తిస్తారు అనే చిన్న ఆశతో విరామం లేకుండా పనిచేస్తున్నాము గత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఎస్పీడీసీఎల్ కాంట్రాక్ట్ సిబ్బందిని పర్మినెంట్ చేశారు వారితోపాటు మాలాగే కరెంట్ పోల్ ఎక్కి పనిచేసే కటర్లు కూడా ఆర్టిజన్లలో గుర్తించారు మరియు ఇదే రాష్ట్రంలో ఉన్న మరొక కంపెనీ ఎన్పీడీసీఎల్ లో కరెంట్ పోల్ ఎక్కి పనిచేస్తున్న మమ్మల్ని మాత్రం ఆర్టిజన్గా గుర్తించలేదు ఇది న్యాయమేనా ఒక రాష్ట్రంలో పనిచేస్తూ ఒకే పని చేస్తున్న ఒకే కంపెనీలో ఒకలాగా మరో కంపెనీలో మరోక లాగా ఎంతవరకు సమాజసం కార్మికులుగా పనిచేస్తున్న మహా పరిస్థితి గ్రహించి మమ్మల్ని కూడా ఆర్టిజన్ గుర్తించాలని కోరారు. ఈ సమస్యపై ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మీ సమస్యను సాధ్యమైన త్వరలోనే పరిష్కరిస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ ప్రెసిడెంట్ తగరం రమేష్ వైస్ ప్రెసిడెంట్ నవీన్,తిరుపతిరావు, సురేష్, జ్వాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు భట్టివిక్రమార్క కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామీణ వైద్యులు


- గ్రామీణ వైద్యులపై దాదులను నిలిపివేయాలని డిప్యూటీ సిఎంకు వినతి.



బోనకల్ జూన్. 16, (నిజం చెపుతాం) గత కొన్ని రోజులుగా జిల్లాలో గ్రామీణవైద్యులపై టిఎస్ఎంసి చేస్తున్న దాడులను నిలిపివేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క ను తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమం సంఘం నాయకులు కోరారు, మండలంలోని తూటికుంట్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బోయినపల్లి శ్రీనివాసరావు, బొమ్మినేని కొండలరావు. లు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో, తండాలల్లో అత్యవసర సమయాల్లో గ్రామీణ వైద్యులుగా ప్రథమ చికిత్స. అందిస్తున్నామన్నారు. ఎన్నో యేండ్లుగా గ్రామీణ వైద్యులుగా పనిచేస్తు నేడు ఒక్కసారిగా వైద్యసేవలు నిలిపివేయాలని టిఎస్ఎంసీ. హెచ్చరిస్తుండడం బాధకరమన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటులో ఆర్ఎంపి, పిఎంపీలకు శిక్షణ ఇచ్చి, గుర్తింపు ఇస్తామని మానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించడం జరిగిందని గుర్తుచేశారు. ప్రభుత్వం రక్షణ కల్పించి గ్రామీణ వైద్యులను ఆదుకోవాలని, జరుగుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని వేడుకున్నారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కకు అందజేసిన వారిలో బోనకల్ మండల అధ్యక్షులు యంగల గౌతమ్, కార్యదర్శుల, బాలస్వామి ( బాలు), జిల్లా నాయకులు జెడిమూర్తి, గోపి, శ్రీనివాసరావు, హుసేన్, మరీదు కిషోర్, నాగేశ్వరరావు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

## - సిఐ విష్ణువర్ధన్ రెడ్డి



మాడ్గుల జూన్ 16 (నిజం చెపుతాం): ఆదివారం తెల్లవారు జామున మాడ్గుల పోలీస్ లు గస్తీ నిర్వహిస్తున్న సందర్భంలో ఇర్విన్ గ్రామ చివరలో గిరికొత్తపల్లి వైపు నుండి ఇర్విన్ వైపుకు అనుమానాస్పదంగా వచ్చిన ట్రాక్టర్ ను ఆపి సోదాలు చేయగా దాని నెంబర్ ఏపీ 22 జె 2869, ట్రాలీ నెంబర్ ఏపీ 22 జె 2870 గల ట్రాక్టర్ ఎటువంటి అనుమతులు లేకుండ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న డ్రైవర్ అదే గ్రామానికి చెందిన ఒగ్గు ఆనంద్ ను విచారించగా ట్రాక్టర్ యజమాని అయిన అదే గ్రామానికి చెందిన పగడాల రవి అని చెప్పడం వల్లనే అట్టి ఇసుకను ఎటువంటి అనుమతులు లేకపోయినా కూడ ఇర్విన్ వాగు నుండి అక్రమంగా తరలిస్తున్నానని చెప్పటంతో పోలీస్ వారు అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేసి డ్రైవరు,యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన ఈసందర్భంగా హెచ్చరించారు.

# ఆదివాసీ జేఏసీ మణుగూరు మండల అడ్ - హాక్ కమిటీ ఎన్నిక



జిల్లా ప్రతినిధి: జూన్16 (నిజం చెపుతా)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తోగ్గూడెం సమ్మక్క సారలమ్మ గుడి ప్రాంగణంలో స్థానిక ఆదివాసి సంఘాలు ఆదివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క సమావేశం కూ హాజరైన నాయకులు వివిధ ఆదివాసీ సమస్యల పై చర్చించారు. అందులో ముఖ్యంగా.. ఆదివాసీ మహిళలు మరియు ఉద్యోగుల సంరక్షణ కోసం కార్యాలయాలలో మహిళల వేధింపులకు రక్షణగా కమిటీలు వేయాల్సి వున్న, వేయకపోవడం వల్లన అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కమిటీలు ఏర్పాటు చేయాలని, ఆదివాసీ ఉప తెగల విద్యా అవకాశాల కల్పన కొరకు ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు కల్పించాల్సి వుందని, ఇండస్ట్రియల్ యాక్ట్ ప్రకారం స్థానిక ఆదివాసులకు శిక్షణ ఇచ్చి 100% ఉద్యోగ కల్పన అన్ని విభాగాలలో కల్పించాలని. సమతా జడ్జిమెంట్ ప్రకారం లాభాలలో 25% వాటా నూ స్థానికంగా ఖర్చు చేయడంతో పాటు, స్థానిక పరిశ్రమలో కాంట్రాక్టు పనులు ఆదివాసులకు కేటాయించాలని, ఆదివాసీ తెగల సంక్షేమం కొరకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని, నీళ్లు సందుపాయం లేని ఆదివాసీ రైతులకు పీఎం యోజన స్కీమ్ కింద సోలార్ పంప్స్ సెట్ల నూ మంజూరు చేయాలని, భూ ఆక్రమణ నిరోధం కొరకు మరియు అక్రమ నిర్మాణాల నిలుపుదల చేయడం కోరకు, చట్టాల పటిష్ట అమలు కోరకు అధికారుల చోరువ చూపాలని, ప్రపంచ ఆదివాసీ దినోత్సవంనూ ఘనంగా ఐక్యంగా ఆదివాసీ గ్రామాల్లో, మండల కేంద్రాల్లో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం, ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నూ ఈ ఎన్నుకోవడం జరిగినది.

## కమిటీ వివరాలు:

అధ్యక్షులు: సోడే రవికుమార్ దొర ఉపాధ్యక్షులు: ఇర్ప రవికుమార్ దొర, గనిబోయిన ముత్తయ్య, పూణెం రమేష్ ప్రధాన కార్యదర్శి: వాగబోయిన శ్రీను సహాయ కార్యదర్శి: పాయం నాగరాజు, కారం నరసింహారావు.కార్యదర్శి: పూణెం నాగరాజుకోశాధికారి: జోగ సురేంద్ర ప్రసాద్సభ్యులు: బండారి కృష్ణ, కోండ్రు ప్రశాంత్, ఏనిక విజయ కుమారి, వాడే సీతారాములు.మహిళ కార్యదర్శి: కాయం తిరుపతమ్మప్రచార కార్యదర్శి: వజ్జ జ్యోతిబసుగౌరవ సలహాదారులు కురుసం నాగేశ్వరరావు, చీమల సత్యం, కొమరం అనిల్, ఊకే ముద్ద రాజు, కనితి రాంబాబు, సోడే వెంకటేశ్వర్లు, లతో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి తదితర సభ్యులు హాజరైనారు.

# వంశరాజ్ సంక్షేమ సంఘం అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 16,( నిజం న్యూస్) రామంతపూర్ వంశరాజ్ సంక్షేమ సంఘం, అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వంశరాజ్ కమ్యూనిటీకి చెందిన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం, ఉత్తీర్ణులై ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అలాగే ఈ సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగం పొందినటువంటి వంశరాజ్ యువతీ యువకులకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటు వంటి స్థానిక ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఈటెల జమున రాజేందర్ స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మానవ హక్కుల వేదిక సభ్యులు జీవన్ కుమార్ గడ్డం సాయి కిరణ్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది,కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వంశరాజ్ కమ్యూనిటీకి చెందిన విద్యార్థిని విద్యార్థులు విద్యా వైద్యం విషయంలో ప్రతిభ కనబరిచి చదువుకునే స్తోమత లేని విద్యార్థిని విద్యార్థులకు అలాగే మెడిసిన్ లో ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఐదు సంవత్సరాలు సొంత ఖర్చుతో చదివిస్తానని వారు గుర్తు చేశారు.ఈటల జమున మాట్లాడుతూ అమ్మానాన్న పౌండేషన్ వారికి వంశరాజ్ కులస్తులకు విద్యార్థిని విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా దగ్గరుండి తీరుస్తానని వారి అభివృద్ధికి దోహదపడతానని అన్నారు ఈ కార్యక్రమంలో రామంతపూర్ వంశరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు చిటికెల కృష్ణయ్య , అమ్మానాన్న జ్ఞాన మందిరం ఫౌండేషన్ చైర్మన్ దీర్ఘ జీవ తిరుపతయ్య , రామంతపూర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పాయసం గోపాల్ , ఉపాధ్యక్షులు రాసని బాలస్వామి, చిన్న కృష్ణ, వెంకటయ్య, వేణు, బాలు, వీరస్వామి, బాలస్వామి, బాలచందర్, రాము, మల్లేష్, సురేష్, యది, శివకుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

# 'నా భూతో, నా భవిష్యత్' అన్నట్టుగా కొనసాగిన 'నవాయతన రామ శిలాయాత్ర







సంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 16, (నిజం న్యూస్) సంగారెడ్డిలో నవాయతన రామ శిలాయాత్ర మహోత్సవ శోభాయాత్ర జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆధ్వర్యంలో శోభాయమానంగా ప్రారంభమై 'నా భూతో, నా భవిష్యత్' అన్నట్టుగా వైభవంగా నిర్వహించారు..ఫసల్ వాది శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వహణలో బ్రహ్మశ్రీ డా:మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలోప్రకాశం జిల్లా కొండాయపాలెం నుండి వచ్చిన కృష్ణశిలను పోతిరెడ్డిపల్లి పి.ఎస్.ఆర్ గార్డెన్స్ నుండి కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన వేలాది భక్తులతో కళాకారుల నృత్యాలతో శోభాయమానంగా అంగరంగ వైభవంగా ఫసల్ వాది విద్యాపీఠం వరకు రామశిల యాత్రను ప్రారంభించారు...ఈశోభాయాత్రలో విద్యాపీఠం సభ్యులు ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరి డా:శరత్ దంపతులు, సహా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్, తోపాజి ఆనంతకిషన్, దారం సంజయ్, సాహితీ రాము, విఠల్ దాస్, శివ కుమార్, వెంకన్న, వెంకట్ రెడ్డి దారం విలాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న డిప్యూటీ చైర్మన్ లెజిస్లేటివ్ కౌన్సిల్ బండ ప్రకాష్



వేములవాడ, జూన్ 16,(నిజం చెపుతాం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరము కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్తా ఆశీర్వచనము చేసినారు.ఆలయ ఈఓ రామకృష్ణ శాలువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.వీరి వెంట బి శ్రీనివాస్ ఏ ఈ ఓ, ప్రోటోకాల్ పరివేక్షకులు సిరిగిరి శ్రీరాములు ,ఆలయ పరివేక్షకులు తిరుపతిరావు, ఇన్స్పెక్టర్ చెక్కిల అశోక్, వంశి మోహన్ శర్మలు ఉన్నారు.

## ఐలు శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వేములవాడ న్యాయవాదులు




వేములవాడ, జూన్ 16,(నిజం చెబుతాం)ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15 ,16 తేదీలలో రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులకు నూతన చట్టాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా తరగతులకు వేములవాడ బార్ అసోసియేషన్ తరపున న్యా య వా దు లు పాల్గొన్నారు. ఈ శిక్షణలో వృత్తి మెళుకువలు, రాబోయే కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ ను వేములవాడ బార్ అసోసియేషన్ తరపున శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, గడ్డం సత్యనారాయణ రెడ్డి, అయిల్నేని కిషోర్ రావు, వేముల సుధాకర్ రెడ్డి, పెంట రాజు, నక్క దివాకర్, జంగం అంజయ్య, రేగుల రాజ్ కుమార్, బొడ్డు గంగరాజు, గుజ్జె మనోహర్, బొజ్జ నరేష్, బొడ్డు ప్రశాంత్ కుమార్, బొజ్జ మహేందర్, కాతుబంద నర్సింగరావు, పంపరి శంకరయ్య, నేదురి అభిలాష్, కట్కం జనార్ధన్, గోలి కిరణ్, కనికరపు శ్రీనివాస్, బీమా మహేష్ బాబు, మహిళ న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత, తమ్మిడి అన్నపూర్ణ, మొగిలి సుజాత పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**– రాజన్న దర్శనం చేసుకున్న నూతన కలెక్టర్**



వేములవాడ,జూన్ 16,(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా ఆదివారం ఉద్యోగ బాధ్యతలు ఆదివారం స్వీకరించారు. అంతకుముందు ఆయన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వెళ్ళగా, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ , ఆలయ ఇంచార్జీ ఈఓ రామకృష్ణ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయగా, అర్చకులు ఆయనను ఆశీర్వదించారు. అక్కడి నుంచి కలెక్టర్ నేరుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ కు చేరుకొని బాధ్యతలు స్వీకరించగా, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ పుష్ప గుచ్ఛం అందజేశారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు కలెక్టర్ ను కలిసి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం




వేములవాడ, జూన్16, (నిజం చెపుతా%శీ%) వేములవాడ రూరల్ ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా భువనగిరిలో ఫ్రోటో గ్రాపర్ పై దాడిని ఖండిస్తూ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు చిత్రా వేణు కుమార్ మాట్లాడుతూ భువనగిరిలో జరిగిన ఓ ఫంక్షన్ లో సెల్ ఫోన్ తో ఫోటోలు తీయాలని బంధువులు కోరగా ఫోటోగ్రాఫర్ ఫోన్లో ఫోటోలు తీయడం మా వృత్తి కాదని నిరాకరించడంతో బంధువులు ఫోటోగ్రాఫర్ పై దాడి చేశారని తెలిపారు. ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం చాలా హేయమైన చర్య అని అన్నారు. దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఫోటోగ్రాఫర్లపై ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మీడియా ముఖంగా హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దానే వేణు, కోశాధికారి మహంకాళి బాబు, సభ్యులు వేణు, నాగరాజు, ప్రభాకర్, శ్రీకాంత్, సందీప్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నోట్ బుక్స్,క్యాష్ అవార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వేములవాడ,జూన్ 16,(నిజం చెపుతాం) పట్టణంలోని అలియబాద్ లోని మున్నూరు కాపు సంఘం ఆవరణలో పాత నగర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నోట్స్ బుక్ పంపిణీ%ఒ%మెరిట్ స్టూడెంట్స్ క్యాష్ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సంఘ సభ్యులు ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించారు.

## చిన్నారి హత్యాచారం చాలా దురదృష్టకరం..

**– ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ...మంత్రులు శ్రీధర్ బాబు ,సీతక్క**





రామగుండం జూన్ 16, (నిజం చపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి ఆరేళ్ల చిన్నారిపై లైంగిక దాడి ఆపై హత్య ఘటన దురదృష్టకరమని రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ధనసరి అనసూయ సీతక్కలు స్పష్టం చేశారు. ఆదివారం రోజున పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని రైస్ మిల్లులో ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... చిన్నారిపై బీహార్ కు చెందిన వ్యక్తి లైంగిక దాడికి పాల్పడడంతో పాటు కిరాతకంగా హత్య చేయడం సభ్య సమాజం క్షమించదన్నారు.తల్లిదండ్రుల వద్ద నిద్రిస్తున్న ఆరేళ్ల చిన్నారిని ఎత్తుకెళ్లి అత్యాచారం జరపడంతో పాటు, హత్య చేయడం అతి కిరాతకమని అన్నారు. సంఘటన సమాచారం అందగానే పోలీసులు స్పందించి గంట వ్యవధిలోని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారని,అయితే అప్పటికే చిన్నారి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు.సంఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిందితుడిని వెంటనే పట్టుకోవడంతోపాటు, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపేలా ఆదేశించారన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు గార్లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## వ్యవస్థను మార్చే శక్తి జర్నలిస్ట్ కలానికే ఉంది

**– జర్నలిస్ట్ లకు ఐఎన్టియూసి అండగా ఉంటుంది.**
**– జర్నలిస్ట్ ల పిల్లలకు ఉచిత విద్య, వైద్య సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం.**
**– జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు మానుకోవాలి.**
**– ఐఎన్ టి యూసి రాష్ట్ర అధ్యక్షులు డా. మురహరి బుద్దారం.**





కురవి,నిజంచెపుతాం,జూన్,16:వ్యవస్థను మార్చే శక్తి కేవలం జర్నలిస్ట్ కలనికే ఉందని, గత ప్రభుత్వంలో జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించకపోగా అక్రమ కేసులు పెట్టిందని ఐఎన్ టి యూసి రాష్ట్ర అధ్యక్షులు డా.మురహరి బుద్దారం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్ అన్నారు. కార్మికుల బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర మినీ పంక్షన్ హాల్లో టియుడబ్ల్యూజె (ఐజేయు) మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఐఎన్ టి యూసి రాష్ట్ర అధ్యక్షులు డా. మురహరి బుద్దారం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్,టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా అధ్యక్షులు సి.హెచ్ శ్రీనివాస్ లకు ఘన స్వాగతం పలికారు.శాలవాలతో సన్మానం చేసి మెమోంటం అందజేసి ఆర్థిక శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం కురవి శ్రీ వీరభద్రస్వామి,భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి సమావేశంలో వారు మాట్లాడుతూ..,జర్నలిస్ట్ రాసే ప్రతి అక్షరం లక్షల మంది మెదళ్ళను కదిలిస్తుందని,నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్ట్ లకు గత ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు.జర్నలిస్ట్ ల కుటుంబాలకు ఉచిత విద్య,వైద్యంతో పాటు ఇంటిస్థలం,గృహాలు కల్పించలేదని ఆరోపించారు. ఐఎన్ టి యూసి జర్నలిస్ట్ కార్మికులకు అండగా ఉంటుందన్నారు.వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ఉచిత విద్య అందించడం కోసం..,అలాగే వైద్య అందేవిధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, ప్రతి జర్నలిస్ట్ లకు ప్రభుత్వం అందించే అక్రిడీటేషన్ అందేవిధంగా కృషి చేసి స్థలంతో పాటు ఇందిరమ్మ గృహాలు మంజూరి కోసం కృషి చేస్తుందన్నారు. అన్నిరంగాల్లోని కార్మికులు ఐఎన్ టి యూసి సంఘం బలోపేతం కోసం కృషి చేయాలన్నారు.అందుకు సంఘం అండగా ఉంటుందన్నారు.జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే ఊరకునేదిలేదని కచ్చితంగా జర్నలిస్ట్ పక్షాన నిలబడుతుందని అన్నారు.సమస్యలు వస్తే సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు.ఐఎన్ టి యూసి నూతన కమిటీలు ఏర్పాటుకు రంగం సిద్ధంచేశామన్నారు.త్వరలో అన్ని జిల్లా,మండలాల్లో నూతన కమిటీలు నియమిస్తామని అందుకు కార్మికులు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎన్ టి యూసి రాష్ట్ర మాజీ అధ్యక్షులు సాయిబాబా,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్,లాయర్ బాస్కర్,టియుడబ్ల్యూజె (ఐజేయు) దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో కన్వీనర్ బేతమల్ల సహాదేవ్,సీరోలు ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న, కురవి ఉపాధ్యక్షులు గండమాల రోషయ్య,ఆమెడ నాగరాజు,నాయకులు కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా పండుగలను నిర్వహించుకోవాలి

**– పండుగల సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి వదంతులను “(పుకార్ల)” ను నమ్మరాదు, పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**



రామగుండం జూన్ 16, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని,బక్రీద్ పండుగను రామగుండం కమీషనరేట్ ప్రజలంతా సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) తెలిపారు.ఈ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల ప్రజలకు రేపు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా.. కమీషనరేట్ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మసీదులు,దర్గాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బందోబస్త్ విధులకు హాజరయ్యే అధికారులకు,సిబ్బందికి దిశా నిర్దేశం చేశామన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా గత 15 రోజులుగా చెక్పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపట్టి ఆవుల అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఆకస్మిక తనిఖీలను నిర్వర్తిస్తూ అక్రమ రవాణా జరగకుండా నివారిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు. కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది మొత్తం బక్రీద్ బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు వచ్చిన ప్రజలు అట్టి పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తు అట్టి పోస్టుల్లో నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని, సామాజిక మాధ్యమంల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని ముందుగా ఎటువంటి సమాచారం తెలిసినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలి అని లేదా డయల్ – 100కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన ,ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ గారు హెచ్చరించారు.

## విభిన్న రంగాలలో రాణించిన చంద్రపాల్ కు ఘనంగా సన్మానం




రామగుండం జూన్ 16, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని, సింగరేణి సంస్థలో పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందిన కళాకారుడు చంద్రపాల్ దంపతులను, గోదావరి కళా సంఘాల సమైక్య ఆధ్వర్యంలో... ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమైక్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ఆయనను కళాకారులు ఘనంగా అభినందించారు. ఓ వైపు విధులు నిర్వహిస్తూనే ,మరోవైపు కళా రంగం క్రీడారంగాలలో... కోల్ ఇండియా స్థాయిలో గుర్తింపు చాటుకున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు మరియు ఇతర కళాకారులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టిన కార్మికులు




తంగళ్లపల్లి జూన్16,(నిజం చెపుతా%శీ%) తంగళ్లపల్లి మండలం టెక్స్ టైల్స్ పార్కు కమాన్ ముందు సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోడం రమణ హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వం ఒక వైపు కార్మికులకు అన్ని విధాల మేలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మరో వైపు కార్మికులకు నష్టం చేసే విధానాలను అవలంబించడం దుర్మార్గమని, కార్మికులకు మేలు చేయడమే ఈ ప్రభుత్వ ఉద్దేశం అయితే తగ్గించిన యారన్ సబ్సిడీని పెంచి గతంలో ఇచ్చిన మాదిరిగా ఒక మీటరు 1-42 పైసలు కార్మికులందరికీ వెంటనే అందించాలని, ఇతర సంక్షేమ పథకాలను కూడా యధావిధిగా కొనసాగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రెండు, మూడు రోజుల్లోపు సమస్య పరిష్కారం కాకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి, అవసరమైతే టెక్స్ టైల్ పార్కులో విధులను కూడా బహిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా టెక్స్ టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, అక్కల శ్రీనివాస్, జెల్ల సదానందం, సుంకటి మహేష్, దూస రాజమల్లు, మేఘ ఆంజనేయులు, దూడం సంపత్, రాజశేఖర్, రమేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, వెంకటేష్, భాస్కర్, రాజశేఖర్, కుమార్, నరేష్, అంబదాస్, రంగయ్య, వేణు, అశోక్, రాజేష్, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంతో పాటు మినరల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

**– మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**




వేములవాడ, జూన్ 16,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1147 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయంవద్ద పేదలకు అన్నార్తులకు అన్నదానం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా తమ్ముని జ్ఞాపకార్థంగా కోడం గణేష్ మరియు కుటుంబ సభ్యులు లు కూతురి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాముల లాస్య శ్రీధర్ దంపతులు, కూతురి జన్మదిన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ వాస్తవ్యులు లక్కాకుల నాగ శిరీష రవి దంపతులు కారంగుల కవిత మధుసూదన్ రావు దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ నాగుల చంద్రశేఖర్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్, చల్లా సత్తయ్య, పాత సంతోష్, కోడం గణేష్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జ్వాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అధికారులకు సన్మానం



మంగపేట ,జూన్ ,16 (నిజం న్యూస్)సమ్మక్క సారక్క మేడారం జాతర మరియు ఎలక్షన్స్ ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరిగినందున అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మంగపేట మండల జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఏ ఎస్ పి,సిఐ,ఎస్సై మంగపేట తాసిల్దార్,డిటి మంగపేట ఎస్సై కి సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ,ప్రధానకార్యదర్శి మునిగాల రాకేష్ సభ్యులు సయ్యద్ బాబా,రోహిత్, సాయిసూర్య, రా జు , రా వు౦ ౦ , న తీ ష్ , ౖశీ న౦ , ఆదినారాయణ, పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ సన్మానించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



రామగుండం జూన్ 16, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని బస్టాండ్ కాలనీకి చెందిన మాధర వేణి మంజుల రమేష్ దంపతుల కుమారుడు అజయ్ కుమార్ ను, ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో ఆర్మీ జవాన్ గా.. నియమితులయ్యారు. మద్రాస్ రెజిమెంటల్ లో ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసుకొని ,గోదావరిఖనికి వచ్చిన అజయ్ నీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శాలువాతో, ఘనంగా సన్మానించారు. దంపతులకు ఒక్క కొడుకైన ధైర్యంతో ..ఒక్కడినే అయినా కూడా దేశ రక్షణ లో భాగంగా.. భాగస్వామ్యం కల్పించేందుకు, కుటుంబ సభ్యులు అందుకు అంగీకరించారు. వారి ధైర్యానికి దేశం మీద ఉన్న ప్రేమకి, కుటుంబ సభ్యులు గోదావరిఖని పట్టణ ప్రజలు, చాలా సంతోషపడుతున్నారు.

## ఆత్మహత్య చేసుకోవడానికి వచ్చిన మహిళను కాపాడిన గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్ పోలీస్ సిబ్బంది



రామగుండం జూన్ 16, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి వివరాల్లోకి వెళితే గోదావరిఖని ఇందిరానగర్ కు చెందిన బొంత కేతమ్మ %ఎ/శీ% లేట్ వెంకటి, 64 సంవత్సరాలు అనునామే ఈరోజు సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్య చేసుకొనుటకు గోదావరి బ్రిడ్జ్ వద్దకు రాగా అక్కడ డ్యూటీలో ఉన్న జంపయ్య హెడ్ కానిస్టేబుల్ మరియు నరేందర్ కానిస్టేబుళ్లు చూసి ఆమెను ఆత్మహత్య చేసుకోకుండా ఆపి కౌన్సిలింగ్ ఇచ్చి ఆమె కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చి వారికి అప్పగించినారు.